నేటి దినపత్రిక
# సూర్య
గురువారం
15 ఫిబ్రవరి
2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల

# 'రా కదలిరా'తో వైసిపి పతనం



ఇంకొల్లు సభ బాపట్ల జిల్లాలో నూతన అధ్యాయం

జిల్లాలో అన్ని స్థానాల్లోనూ ఘన విజయం సాధిస్తాం

తెదేపా బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత ఇంకొల్లులో నిర్వహించనున్న 'రా కదలిరా' సభ బాపట్ల జిల్లాలో నూతన అధ్యాయం సృష్టించనుందని బాపట్ల పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఈనెల 17న బాపట్ల పార్లమెంట్ పరిధిలో 'రా కదలిరా' బహిరంగ సభ ఇంకొల్లులో నిర్వహించనున్న నేపథ్యంలో బుధవారం క్యాంపు కార్యాలయంలో బాపట్ల పార్లమెంట్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరాచక పాలనను సాగనంపేందుకు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు 'రా కదలిరా' సభతో శంఖారావం పూరిస్తున్నారని, వైసిపి దౌర్జన్యాలు అరాచకాలను ఎండగట్టేందుకు, ప్రజలను చైతన్యం చేసేందుకు అవిశ్రాంతంగా పోరాడుతున్నారన్నారు. వైసిపి దౌర్జన్యాలు దమనకాండను ఎదుర్కొంటూ బాపట్ల జిల్లాలో తెలుగుదేశం పార్టీ మహాశక్తిగా ఆవిర్భవించిందన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రతిపక్షంపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు. ప్రజలకు జగన్ ప్రభుత్వం సాగిస్తున్న మిగతా 3లో



రాష్ట్ర స్థితిగతులను మార్చనున్న పర్చూరు నియోజకవర్గం

హాజరుకానున్న తెలుగుదేశం పార్టీ అతిరథ మహారథులు

పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర

## కనుల పండువగా 'రా కదలిరా' భూమిపూజ

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: పర్చూరు నియోజకవర్గం ఇంకొల్లులో 'రా కదలిరా' బహిరంగ సభ వేదిక వద్ద భూమిపూజ కనుల పండువగా జరిగింది. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తలపెట్టిన 'రా కదలిరా' బహిరంగ సభ ఈనెల 17న జరగనుంది. తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు పర్చూరు శాసనసభ్యులు, ఏలూరి సాంబశివ రావు మాజీ మంత్రి, కొల్లు రవీంద్ర లు భూమి పూజ శంకుస్థాపన చేశారు. సభ విజయవంతం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రాంగణాన్ని తారకరామా విజయభేరి సభాస్థలిగా నామకరణం చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి, చంద్రబాబు నాయుడు 25 పార్లమెంటు నియోజకవర్గాలలో తలపెట్టిన 'రా కదలిరా' సభలో భాగంగా చివరి సభ బాపట్ల పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని పర్చూరు నియోజకవర్గంలో నిర్వహిస్తున్నారు. అరాచక వైసిపి ప్రభుత్వం పతనానికి పర్చూరులో నాంది పలికేందుకు పెద్ద ఎత్తున సభను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ గడిచిన 4 ఏళ్ల 9 నెలల్లో వైసిపి అరాచక ప్రభుత్వానికి చరమగీతం మిగతా 3లో

# పట్టాల పంపిణీపై హైకోర్టులో పిటీషన్

- పేదల పట్టాలపై పారదర్శకత లోపంతోనే కోర్టుకు పిటిషనర్
- ఒంగోలులో పట్టాల పంపిణీ సందిగ్ధం
- ఎమ్మెల్యే బాలినేని కల నెరవేరేనా?
- 25 వేల పట్టాలలో అధికంగా అధికార పార్టీ వర్గీయుల కుటుంబీకులు
- పాత 12 వేల పట్టాలు, ప్రస్తుత 25 వేల పట్టాలపై విచారణ జరపాలి
- లబ్దిదారుల ఎంపికపై ఉన్నతస్థాయి కమిటీ వేయాలని డిమాండ్

ఒంగోలు పట్టాల వ్యవహారం రాష్ట్ర ఉన్నత న్యాయస్థానానికి చేరింది. పట్టాలు ఇస్తేనే కానీ పోటీ చేయనని భీష్మించిన ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పరిస్థితి సంకటంలో పడింది. పట్టాల పంపిణీలో పారదృకత లేదని ఒంగోలుకు చెందిన శింగరాజు రాంబాబు కోర్టును ఆశ్రయించడంతో పట్టాల పంపిణీపై మరింత లోతైన విచారణ తప్పనిసరిగా మారింది.



సూర్యప్రతినిధి, ఒంగోలు

జిల్లా కేంద్రమైన ఒంగోలులోని పేదలకు ఇవ్వాలనుకున్న నివేశన స్థలాల వ్యవహారం న్యాయస్థానానికి చేరింది. లబ్ధిదారుల ఎంపిక, పనులలో పారదర్శకత లోపించిందని శింగరాజు రాంబాబు కోర్టును మిగతా 3లో



3 లో...

## 'రా కదిలిరా' సభకు అడ్డంకులు

వ్యవస్థలను అడ్డంపెట్టుకొని రాజకీయం

ప్రభుత్వ పెద్దల ఆదేశాలతోనే కుట్రలు

ఏర్పాట్లు పూర్తయిన తర్వాత అడ్డుకునే ప్రయత్నం

అధికారంతో సభను అడ్డుకోలేరు: ఎమ్మెల్యే ఏలూరి

# పేదలందరికీ ఇళ్ళ స్థలాలు

పట్టాల పంపిణీ ఏర్పాట్లు ముమ్మరం చేయాలి

మల్లేశ్వరపురంలో లేఅవుట్‌లో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా ఒంగోలు నగరంలోని పేదలకు మల్లేశ్వరపురం, అగ్రహారం, వెంగముక్కల



పాలెంలో సకల సౌకర్యాలతో కూడిన లేఅవుట్లలో ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడానికి అవసరమైన చర్యలు ముమ్మరం చేసినట్లు కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ చెప్పారు. ముఖ్యమంత్రి చేతులమీదుగా ఈ పట్టాల పంపిణీకి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. బుధవారం ఆయన మల్లేశ్వరపురంలో ఈ లేఅవుట్లో చేస్తున్న జంగిల్ క్లియరెన్స్, పెగ్ మార్కింగ్ పనులను పరిశీలించడంతో పాటు ముఖ్యమంత్రి పాల్గొనే బహిరంగ సభకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల పట్టాలతోపాటు కన్వేయన్స్ డీడ్స్ కూడా ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఇళ్ల పట్టాల పంపిణీకి అవసరమైన 436 ఎకరాల మిగతా 3లో

# వైకాపాలో ఆధిపత్య పోరు

పట్టణ అధ్యక్షులు లేకుండానే కార్యక్రమాలు - వ్యతిరేకిస్తున్న సీనియర్లు

కందుకూరు పట్టణంలో జెసిఎస్ - వైకాపా సీనియర్లుగా గ్రూపులు

పార్టీ ప్రోటోకాల్ పాటించకపోవడంపై అధిష్టానానికి ఫిర్యాదు



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో విభేదాలు చాపకింద నీరులా కొనసాగుతున్నాయి. పట్టణంలో కొందరు వ్యక్తులు వైకాపాను గ్రూపులుగా విడకొట్టి కార్యక్రమాలు చేస్తున్నారని వైకాపాలోని సీనియర్ నాయకులు అంటున్నారు. గత కొన్ని నెలలుగా సాగుతున్న ఈ గ్రూపు తగాదాలు ప్రస్తుతం సోషల్ మీడియాకు ఎక్కి రచ్చగా మారాయి. మంగళవారం మృతి చెందిన గృహసారధులకు ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ నగదును గృహసారధుల కుటుంబాలకు అందజేసే విషయంలో కొత్తగా పార్టీలోకి వచ్చి వారు తమకు పదవులు ఉన్నాయని స్థానిక నాయకులకు, సీనియర్లకు సమాచారం ఇవ్వకుండా కార్యక్రమాలు చేయడం వైకాపాలో క్యాడర్ గ్రూపులుగా విడిపోయారు. తమ వార్డులలో నిర్వహించే మిగతా 3లో

## సంజీవయ్య ఆశయ సాధనకు అందరూ పని చేయాలి: జిల్లా కలెక్టర్



బాపట్ల,మేజర్‌న్యూస్:ఎస్సీ సామాజిక వర్గం నుండి ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా పనిచేసిన గొప్ప వ్యక్తి దామోదరం సంజీవయ్య అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి కార్యక్రమం బుధవారం స్థానిక కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన సంజీవయ్య చిత్రపటానికి కలెక్టర్ రంజిత్ బాషా ఘనంగా నివాళులర్పించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి దామోదరం సంజీవయ్య చేసిన కృషిని జిల్లా కలెక్టర్ వర్ణించారు. సంజీవయ్య ఆశయ సాధనకు అందరూ పని చయాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వమే అధికారికంగా ఆయన జయంతిని నిర్వహించడం సంతోషదాయకం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిని జె.రాజదిబోరా, సహాయ సంక్షేమ అధికారులు సత్యనారాయణ, సైదారెడ్డి, యువస్వరూప, ఆశాఖ పర్యవేక్షకులు ఏ. శ్రీనివాసరావు, రమణారెడ్డి, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఉమ్మడి ప్రభుత్వంలో మాకు ఉద్యోగ భద్రత కల్పించండి

**-బాపట్ల విద్యుత్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్**



బాపట్ల, టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం మంగళ వారం సాయంత్రం జనసేన పార్టీ జండా దిమ్మల ప్రారంభ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కాంట్రాక్ట్ ఎంప్లాయి స్ యూనియన్ బాపట్ల యూనియన్ సభ్యులు జనసేన పార్టీ అధ్యక్షులైన గాదే వెంకటేశ్వరరావు కి వినతి పత్రం అందజేయడం జరిగింది,గత రెండు దశాబ్దాల నుంచి, ఏనాటికైనా పర్మనెంట్ అవుతుందని, కనీస అలవెన్స్ కూడా లేకుండా ప్రాణాలు పణంగా పెట్టి అవయవాలు పోగొట్టుకుంటూ సంస్థ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నా ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తాను గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవడంలో విఫలం అయ్యారని రాబోయే ప్రభుత్వంలోనైనా తమకు న్యాయం చేయండి అని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## టైలర్స్ ఎంతో కష్టపడి పని చేస్తారు

**-ప్రముఖ పారిశ్రామికవేత్త కాటి విజయ్**



బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్యాడ్ న్సన్ పేట ప్రక్కన టైలర్స్ అసోసియేషన్ కు ఇచ్చిన స్థలంలో టైలర్స్ వర్కర్స్ అసోసియేషన్ సభ్యుల ఆహ్వానం మేరకు ప్రముఖ పారిశ్రామికవేత్త కాటి విజయ్ బుధవారం పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టైలర్స్ ఎంతో కష్టపడి పని చేస్తారని, బట్టలు వన్నె తెచ్చే విధంగా కుడతారని టైలర్స్ అంటే నాకు చిన్నప్పుడు నుండి ఎంతో గౌరవం అని నూతన భవనం కొరకు 50 వేల రూపాయలు విరాళంగా ప్రకటిస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా టైలర్స్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు పారిశ్రామికవేత్త కాటి విజయ్ ను దుశాల్వాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

# అన్ని రాజకీయ పార్టీలతో సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్



బాపట్ల,మేజర్‌న్యూస్: ఓటర్ల ఫోటోలు డబల్ ఎంట్రీలు, మృతుల ఓట్లు తొలగి ంపులో నిర్లిప్తంగా వ్యవహరించిన వారి పై క్రమశిక్షణా చర్యలు తీసుకుం టు న్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా చెప్పారు. గుర్తిం పు పొ ందిన రాజకీయ పార్టీల నాయకు లతో బుధవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. ఓట ర్ల జాబితాలో మృతుల పేర్లు తొలగిం చలే దని వస్తున్న ఆరోపణలపై సుమో టోగా ఫిర్యాదులు స్వీకరించి విచారిస్తు న్నామ ని కలెక్టర్ తెలిపారు. రానున్న సాధారణ ఎన్నికలు అత్యంత పారదర్శ కతతో నిర్వహించడానికి యం త్రాంగం సన్నద్ధ మవుతుందన్నారు. ఇప్పటికే 50 మంది బి ఎల్ ఓ లకు షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. జిల్లాలో గత ఏడాది జనవరి నుంచి ఓటర్ల జాబి తాలో చేర్పులు, మార్పులు, తొలగిం పులపై 2లక్షల 08,740 దరఖాస్తులు అందా యన్నారు. వాటిలో 32,056 దరఖా స్తులను తిరస్కరించా మని, 906 దర ఖాస్తులు పెండింగ్ లో ఉండగా, మిగిలి నవన్నీ పరిష్కరించా మన్నారు. ప్రతిరోజు ఆన్ లైన్ ద్వారా సుమారుగా 500 దరఖాస్తులు నమోద వుతున్నా యని, వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరి స్తున్నా మన్నారు. ఆయా నియోజకవర్గాల ఎన్ని కల రిటర్నింగ్ అధి కారులకు అన్ని సూ చనలు ఇచ్చామని తెలిపారు. ఎన్నికలు జరిగే ముందు ఎన్నికల కమిషన్ మార్గ దర్శకాల మేరకు సవరణ చేసిన తుది జాబితా ప్రచురి స్తామ న్నారు. అన్ని రాజకీయ పార్టీలకు వాటిని అందిస్తా మన్నారు. పోలింగ్ కేంద్రాల చిరునా మాల మార్పు అంశాన్ని నిబం ధనల మేరకు ఎన్నికల కమిషన్ అను మతుల ఆధారంగా చర్యలు తీసు కుంటామ న్నారు. ఒకే పోలింగ్ కేంద్రం లో 1,500ల మందికి మించి ఓటర్లు ఉంటే అలాంటి ప్రాంతాల్లో ఓటర్ల సౌల భ్యం కొరకు రెండో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు.ఈ సమావేశం లో జిల్లా రెవిన్యూ అధికారి పి.వెంకట రమణ, కలెక్టరేట్ ఏవో కృష్ణకాంత్, ఎన్ని కల విభాగం పర్యవేక్షకులు సీతారామ య్య, బిజెపి నాయకులు రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి.రవి, బి ఎస్ పి నాయకులు జి.నాగరాజు, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ఏ.బాలాజీరెడ్డి, సిపిఐ నాయకులు ఎన్ కోటేశ్వరరావు, వైసిపి నాయకులు మాల్యాద్రి, టిడిపి నాయ కులు, తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలను మరువలేము: తాండ్ర



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: 2019 ఫిబ్రవరి 14వ తేదీన ఉగ్రవాదుల దాడిలో అసువులు బాసిన 40 మంది భారత జవాన్లకు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించి, మాజీ సైనికులతో కలిసి బాపట్ల పట్టణం పురవీధులలో అమర వీరులకు జోహార్లు అర్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ వీరోచితంగా పోరాడే భారత సైనికుల మీద పాకిస్తాన్ ప్రోత్సాహంతో దొంగచాటుగా దాడులు చేయటం హేయమైన చర్య అని అన్నారు.దేశం కోసం ప్రాణాలు అర్పిస్తున్న ప్రతి సైనికుడికి భారతీయులు అందరూ సగౌరవంగా నివాళులు అర్పించాలి అని కోరారు. పుల్వామ అమర వీరులకు బాపట్ల జిల్లా మాజీ సైనికుల తరపున నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతినీ తెలియజేశారు. ఫిబ్రవరి 14 వ తేదీనీ పుల్వామ అమర వీరుల త్యాగాలకు గుర్తుగా బ్లాక్ డే గా భారతీయులు గుర్తుంచుకుంటారు అని తెలియ జేశా రు. బాపట్ల జిల్లా మాజీ సైనికులు అమర వీరులకు జోహా ర్లు అర్పిస్తూ చేస్తున్న ర్యాలీ లో అనుకోకుండా అటుగా వెళ్తూ బాధ్యత గల పౌరుడిగా ర్యాలీలో పాల్గొని అమర వీరుల త్యా గాలను గుర్తు చేసుకొని, జోహార్లు అర్పించి మాజీ సైనికుల ర్యాలీ కి సంఘీభావం తెలిపిన అనుకొని అతిథి బాపట్ల టీడీపీ ఇంఛార్జి వేగేశన నరేంద్ర వర్మ కి జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ తాండ్ర తో పాటు మాజీ సైనికులు అందరూ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం లో ఉమ్మడి గుంటూ రు జిల్లా కోఆర్డినేషన్ కమిటీ అధ్యక్షు లు సుంకర శేషగిరి రావు, బాపట్ల అసోసియేషన్ ఉపాధ్య క్షులు పుట్టా ఆది శేష రెడ్డి, సెక్రటరీ సయ్యద్ అఖిల్, సీనియర్ మాజీ సైనికులు అబ్దుల్ రజాక్, సిహెచ్ వి. కృష్ణా రావు, షేక్ కరీముల్లా, డి వెంకటేశ్వర్లు, కే ఆంజనేయులు, ఎస్బిఐ శ్రీనివాసరావు, రుఖ్మధర రావు, పసుపులేటి ప్రసాద్, ఈవూరి చంద్ర మోహ న్, పోతురాజు రెడ్డి, మాజీ సైనికులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులను టీడీపీలోకి ఆహ్వానించిన కుమారస్వామి



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: వైఎస్ కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే నావ అని తెలుసుకొని ఆ పార్టీ నాయకులు, కార్య కర్తలు తెలుగుదేశం పార్టీలోకి వస్తున్నారని రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమారస్వామి అన్నారు. రేపల్లె శాసన సభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాలతో మండలంలోని కనగాల గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ మున్వర్, పామర్రు సాహబ్, ఇబ్రహీం, షేక్ బాజీలు కు కుమారస్వామి బుధవారం కనగా లలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ కార్యక్రమంలో తాత ఏడుకొండలు, కేసన రామకృష్ణ, కనగాల గ్రామ పార్టీ అధ్యక్షులు ఆలా రామకృష్ణ యాదవ్, రాము, పి శ్రీనివాస్ రెడ్డి, అక్కల రామసుబ్బారెడ్డి, వీరంకి వెంకట శివ తదితరులు పాల్గొన్నారు.

# రామాలయంలో దేవతామూర్తుల ప్రతిష్ట



చుండూరు(భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: చుండూరు మండలం నడిగడ్డవారిపాలెం లో తిరుమల-తిరుపతి దేవస్థానముల,శ్రీవాణి ట్రస్ట్ రూ 10 లక్షల సహకారంతో రామాలయ నిర్మాణం చేపట్టి,దేవతామూర్తుల ప్రతిష్ట బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మాణం జరిగిన శ్రీ అయోధ్య రామాలయ ప్రతిష్ట మహెూత్సవం శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి చేతుల మీదగా జరిగింది. ముఖ్యఅతిథిగా సమరసత సేవా ఫౌండేషన్(ఎస్ఎస్ ఏఫ్)రాష్ట్ర అధ్యక్షులు తాళ్లూరి విష్ణువు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎస్ టి,ఎస్ సి, మత్స్యకార వాడల్లో 32 దేవాలయాలు నిర్మాణం జరిగిందని వెనకబడిన,బలహీన,బడుగు వర్గాలలో హిందూ ధర్మం నిలబెట్టడం కోసం సంస్థ కృషి చేస్తుందని తెలియజేశారు.చిన జీయర్ స్వామి వారు అనుగ్రహ భాషణం చేస్తూ రామా యణం భారతీయుల ఆత్మ అని,మానవ జీవన విధానం తెలియజేస్తుందని, అందుకే వాడవాడలా రామాలయాలు ఏర్పాటు చేసుకున్నామని మానవుడికి ఏకాగ్రత భక్తి ఏర్పడా లంటే విగ్రహం కావాలని,ఆ విగ్రహం దేవాలయ ప్రతిష్ట మహెూత్సవంలో మీరందరూ పాల్గొన్నందుకు మీకు మంగళ శాసనాలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో అశోక్ బాబు దంపతులు ఉయ్యూరు అప్పిరెడ్డి, మాన్యం శ్రీనివాసరావు,రాయల సునీత,సురేష్, రాయల సునీత, సురేష్,చీడిపూడి వీరారెడ్డి, పొన్నూరు వెంకటరమణ,చేవూరి ప్రభుదాసు,మాణికల శివ నాగమల్లేశ్వరరావు,బాపట్ల జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు,క్రాప రవికు మార్,అధిక సంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టకు విరాళం అందించిన ఎమ్మెల్యే అనగాని



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్క రూ దైవభక్తి కలిగి ఉండాలని రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమార స్వామి అన్నారు. మండలంలోని మెట్ట గౌడ పాలెం గ్రామంలో బుధవారం శ్రీ గంగాంబిక సమేత శ్రీ ఆనందీశ్వర స్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్ట గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్టకు రేపల్లె శాసనస భ్యులు అనగాని సత్యప్రసాద్ ఆయన సొంత నిధుల నుండి 50 వేల రూపా యలు విరాళాన్ని టిడిపి నాయ కులు ద్వారా ఆలయ ధర్మకర్త దాసరి వసుం ధర కు అందించారు. ఈ కార్యక్ర మం లో తాత ఏడుకొండలు, కేసన రామ కృష్ణ, నాగుల నరేంద్ర, నాగుల పున్నా రావు, పేరం శంకర్ బాబు, కాటూ రి నరసింహారావు, తుళ్లూరు శరత్ బాబు, కాటూరి నాంచారయ్య, వీరంకి వెంకట శివ, కాటూరి శ్రీహరి, లచ్చి వెం కటేష్, అట్ల శీను తదితరులు పాల్గొన్నారు.

## రా...కదలి రా ! సభా వేదిక భూమి పూజ లో నరేంద్ర వర్మ



బాపట,మేజర్‌న్యూస్: ఫిబ్రవరి 17న బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం లోని ఇంకొల్లు లో జరిగే నారా చంద్ర బాబు నాయుడు రా...కదలి రా ! బహి రంగ సభకు భూమి పూజ కార్యక్ర మంలో పాల్గొన్న పర్చూరు శాసనస భ్యులు, బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఏలూరు సాంబశివరావు, బాపట్ల నియో జకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, సంతనూతల పాడు ఇంచార్జ్ బీఎన్ విజయకుమార్, పిల్లి మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికీ ఇళ్ళ స్థలాలు



**మొదటి పేజీ తరువాయి** భూమిని ఇప్పటికే సేకరించామని తెలిపారు. వీటికి అవసరమైన సుమారు రూ.210 కోట్లను ప్రభుత్వం ఇప్పటికే విడుదల చేసిందని, ఈ లేఅవుట్ అభివృద్ధికి రూ 21 కోట్లకు పైగా విడుదల చేసిందన్నారు. దాదాపు ఇరవై రెండు వేల మంది లబ్దిదారులకు పట్టాలు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను అధికార యంత్రాంగం రాత్రింబవళ్లు యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. భూములకు సంబంధించిన లీగల్, రెవెన్యూ సమస్యలు పరిష్కారమైన వెంటనే 24 గంటలలోగా సంబంధిత రైతుల బ్యాంకు ఖాతాలలో నేరుగా డబ్బులు జమ చేస్తున్నామన్నారు. నష్ట పరిహారం పొందే విషయంలో రైతులు ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఒక టౌన్ షిప్ లాగా లేఅవుట్ను డెవలప్ చేస్తున్నట్లు చెప్పారు. మల్లేశ్వరపురం, అగ్రహారం లేఅవుట్‌కు 80 అడుగులతో అప్రోచ్ రోడ్డు ఉండేలా ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. ప్రతి రెండు వేల మందికి ఒక సచివాలయం, అంగన్వాడీ కేంద్రం, హెల్త్ సెంటర్, ప్రాథమిక పాఠశాల ఉండేలా చూస్తున్నామన్నారు. ప్రతి వంద ఇళ్లకు ఒక కామన్ పార్కింగ్ స్థలం కూడా ఉండేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ద్విచక్ర వాహనాలు, చిన్న తోపుడు బండ్లు లాంటివి ఇక్కడ పార్కింగ్ చేసుకునేలా చూస్తామన్నారు. వచ్చే వారంలో 20, 21 తేదీలలో ముఖ్యమంత్రి ఈ కార్యక్రమానికి వచ్చే అవకాశం ఉందని తాత్కాలికంగా షెడ్యూల్ ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇళ్ల పట్టాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా కన్వేయన్స్ డీడ్స్ కూడా ఇచ్చే కార్యక్రమానికి ఇక్కడి నుంచే శ్రీకారం చుట్టబోతున్నట్లు చెప్పారు. దీనికి కావాల్సిన ఏర్పాట్లను కూడా వేగవంతం చేశామన్నారు. ఇన్‌ఛార్జి ఆర్.డి.ఓ లోకేశ్వరరావు, మున్సిపల్ ఇంజనీర్ రహమత్ జానీ, హౌసింగ్ పి.డి. ఈ. పేరయ్య, సర్వే ఇన్స్పెక్టర్ పి. ప్రసాద్, తహశీల్దార్ ఎం. సుజన్‌కుమార్, ఇతర అధికారులు ఉన్నారు. దీనికి ముందుగా ఈ లేఅవుట్లో జరుగుతున్న పనులపై కలెక్టర్, ఎం.ఎల్.ఏ బాలినేని శ్రీనివాస్ రెడ్డి, మేయర్ గంగాడ సుజాత ప్రకాశంభవనంలో సమావేశమై అధికారులతో సమీక్షించారు.

## 16న పారిశ్రామిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలి

### – ఒంగోలులో కిసాన్ మోర్చా కార్మిక సంఘాలు బైక్ ర్యాలీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఒంగోలు నగరంలో సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల ఐక్యవేదిక, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నెల్లూరు బస్టాండ్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు టు వీలర్ ర్యాలీ జరిగింది. ఫిబ్రవరి 16 పారశ్రామిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని ఈ ర్యాలీ జరిగింది. అనంతరం ఆర్టీసీ డిపో కార్యాలయంలో సభ జరిగింది. ఈ సభకు సిఐటియు జిల్లా కార్యదర్శి గంటేనపల్లి శ్రీనివాసులు అధ్యక్షత వహించి కార్యక్రమాన్ని నడిపారు. ఈ సభలో ఎస్‌కేయం జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హనుమారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.వీరారెడ్డి, ఏఐయఫ్ టియు న్యూ జిల్లా కార్యదర్శి ఎంఎస్ సాయి, ఓపిడిఆర్ జిల్లా అధ్యక్షులు చావలి సుధాకర్, ఇండియన్ లేబర్ పార్టీజిల్లా అధ్యక్షులు దాసరి సుందరం, సిఐటియు నగర కార్యదర్శి టి.మహేష్ ప్రదర్శనలో పాల్గొంటారు.

## వైకాపాలో ఆధిపత్య పోరు

**మొదటి పేజీ తరువాయి** కార్యక్రామాలను కూడా పట్టణ జెసిఎస్ కన్వీనర్ సమాచారం ఇవ్వకుండా తనకు అనుకూలమైన ఒకరిద్దని వెంటబెట్టుకొని కార్యక్రమాలను మమ అనిపిస్తున్నారని, దాని ప్రభావంతో వార్డుల్లో ఇప్పటి వరకు వైకాపా నాయకులుగా ఉన్న తమకు పార్టీలో ప్రాధాన్యత ఏ మేరకు ఉందో అర్థమౌతుందని సీనియర్లు అంటున్నారు. స్థానిక నాయకులకు సమాచారం ఇవ్వకుండా జేసీఎస్ కన్వీనర్ ఒక గ్రూపుగా తయారై వాళ్లు మాత్రమే వాళ్ళ ఇంటికి వెళ్లి పరామర్శ చేయడం, కొన్ని కార్యక్రమాల్లో పట్టణ పార్టీ అధ్యక్షులు రఫీ లేకుండా పార్టీ ప్రొటోకాల్ పాటించకుండా చేస్తున్న కార్యక్రమాల ద్వారా పార్టీకి తీరని నష్టజరిగే అవకాశాల ఉన్నాయని సీనియర్లు అంటున్నారు. కొందరు నాయకుల ప్రోద్బలంతో జెసిఎస్ కన్వీనర్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో ఉన్న వారిని పక్కనపెట్టి వ్యవహరిస్తున్నారని ఎన్నికల సమయంలో ఏకరీతి నిర్ణయాలతో పార్టీ నష్టపోతుందని ఈ వ్యవహారాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళుతానని, పార్టీకి నష్టం కలిగించే కార్యక్రమాలు చేస్తే ఊరుకోమని తొలి నుంచి పార్టీలో ఉన్న సీనియర్లు అంటున్నారు. ఇప్పటికే ఓ సీనియర్ నాయకుడు కొందరు చేస్తున్న గ్రూపు రాజకీయల పట్ల జరుగుతున్న పరిణామాలను వైకాపా అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లారు. ఇలాగే కొనసాగితే ఎన్నికల్లో ప్రతికూల ప్రభావం చూపుతుందని చర్యలు తీసుకోవాలని కోరినట్లు సమాచారం.

## 'రా కదిలిరా' సభకు పోలీసుల అడ్డంకులు

### అధికారంతో సభను అడ్డుకోలేరు: ఎమ్మెల్యే ఏలూరి



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఈనెల 17న నిర్వహించతలపెట్టిన రా కద లిరా కార్యక్రమానికి అధికార పార్టీ అడ్డంకులు సృష్టిస్తుంది. పోలీస్ అధికారులతో వైసిపి ప్రభుత్వం తన మార్కు రాజకీయానికి తెర లేపింది. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలకు సభ నిర్వహణకు అన్ని అనుమతులు కోరుతూ దరఖాస్తులు సైతం చేశారు. దీంతోపాటు అధినేత రాక కోసం హెలిప్యాడ్ అనుమతికి సైతం ఆర్అండ్‌బి అధికారులకు దరఖాస్తు చేశారు. లక్షలాది మందితో సభ నిర్వహించేందుకు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇంకొల్లులోని పావులూరు రోడ్డులో గల ఓరైతు దేవాదాయ శాఖ భూములను లీజుకు తీసుకోవడంతో ఆ స్థలంలో సభ నిర్వహించేందుకు ఆయా శాఖల అధికారులకు రైతుల సమ్మతితో దరఖాస్తు చేశారు. బుధవారం తెలుగుదేశం పార్టీ అగ్రనేతలతో బహిరంగ సభకు తారకరామ విజయభేరి ప్రాంగణంగా నామకరణం చేసి భూమి పూజ కార్యక్రమాన్ని సైతం నిర్వహించారు. భూమిని చదును చేసి అన్ని ఏర్పాట్లు చేసిన తర్వాత రాత్రి సమయంలో దేవాదాయ శాఖ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారని, పోలీసులు పనులు నిలిపి వేయాలంటూ హుకుం జారీ చేశారు. రైతు ఇష్ట ప్రకారం లిఖిత పూర్వకంగా బహిరంగ సభ నిర్వహణకు అన్ని శాఖలకు దరఖాస్తు చేసి వారి అనుమతితోనే పనులు పూర్తి చేశారు. లక్షలాది మందితో సభ నిర్వహిస్తున్నారని సభను భగ్నం చేసేందుకు ప్రభుత్వ పెద్దలు కుట్రపన్నారు. దీనిలో భాగంగా బహిరంగ సభను అడ్డుకోవాలనే దురుద్దేశంతో పోలీసులతో వైసిపి ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతుంది. అయితే దేవాదాయ శాఖ అధికారులు ఫిర్యాదు కాపీని అడిగినప్పటికీ స్పందించకుండా పోలీసులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. అన్ని ఏర్పాట్లు పూర్తయిన తర్వాత సభ నిలిపివేసేందుకు ప్రభుత్వ శాఖలతో అడ్డంకులు సృష్టించడాన్ని ఎమ్మెల్యే ఏలూరి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కుట్రలను మానుకోవాలని లేకుంటే ప్రజాక్షేత్రంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## పట్టాల పంపిణీపై హైకోర్టులో పిటీషన్

**మొదటి పేజీ తరువాయి** ఆశ్రయించడంతో పట్టాల పంపిణీ ప్రక్రియ కొనసాగుతుందా లేక బ్రేక్ పడుతుందా అనేది అర్థం కావడంలేదు. ఒంగోలు ప్రజలకు పట్టలు పంపిణీ చేయకుండా ఎన్నికలకు వెళ్లలని ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని పలు మార్లు ప్రకటించారు. ఇప్పుడు ఇంటి స్థలాల వ్యవహారంలో శింగరాజు రాంబాబు హైకోర్టులో ఈనెల 13న రిట్‌పిటీషన్ వేసిన నేపథ్యంలో నెంబర్ కూడా అవడంతో పట్టాల పంపిణీ సందిగ్ధంలో పడింది. పిటీషన్‌లో రాంబాబు ఒంగోలు కార్పొరేషన్ పరిధిలో దాదాపుగా 1,60,000 మంది ఓటర్లు, దాదాపుగా 67,000 డోరు నెంబర్లు ఉన్నాయని తెలిపారు. వీటితో పాటు కార్పొరేషన్ పరిధిలో రిజిష్టర్లు కాబడిన ఖాళీ స్థలాలు 27,000 ఉన్నాయని తెలిపారు. అంతేకాకుండా ఒంగోలు కార్పొరేషన్ పరిధిలో దాదాపుగా 7,500 మందికి టిడ్కో ఇళ్ల లబ్దిదారులుగా ఎంపిక చేశారన్నారు. ప్రస్తుతానికి పనులు పెండింగులో ఉన్నాయని ఇవి కాకుండా కార్పొరేషన్ పరిధిలో 2009 నుంచి ఇప్పటి వరకు ఇచ్చిన డి.కె. పట్టాలు దాదాపుగా 12,000 పట్టాలు ఎటువంటి నివాసాలు ఏర్పరచకుండా ఖాళీగా వున్నాయని పిటీషన్‌లో పేర్కొన్నారు. మొత్తం కలిపి దాదాపుగా 1,13,500 ఇందులో 67,000 డోరు నెంబర్లుగా వుండి మిగిలిన 46,500 ఖాళీ ప్లాట్లుగా నిరుపయోగంగా ఉన్నవి. ప్రస్తుతం ఖాళీగా వున్న ప్లాట్లు గానీ, నివాసం వుంటున్నవి కాని ఒంగోలు కార్పొరేషన్ పరిధిలో 4,00,000 మంది నివాసం వుండుటకు అవకాశం ఉంది.

### పేదలకు మేలు జరగాలి

ఒంగోలు కార్పొరేషన్ పరిధిలో రెవెన్యూ అధికారులు ఇటీవల 25,000 కుటుంబాలకు పట్టాలు ఇచ్చి ఇల్లు కట్టివ్వాలని, అందుకోసం భూసేకరణ జరిపేందుకు 200 కోట్లు అవసరమని ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. దీనికి సంబంధించి ప్రభుత్వం భూసేకరణ నిమిత్తం 30 కోట్లు మంజూరు చేసింది. మిగిలిన 170 కోట్లు మంజూరు నిమిత్తం రెవెన్యూ అధికారులు ప్రభుత్వానికి పంపిన నివేదిక పెండింగులో ఉంది. ఈ 25,000 పట్టాలేకాక మరో 15,000 నుంచి 20,000 మంది మాకు ఇల్లు కావాలని వినతులు అందజేశారు. వీరిలో అధికంగా ఎస్‌సి, ఎస్‌టి, బిసిలుగా వున్నారు. అయితే దీపం ఉండగానే ఇళ్లు చక్కబెట్టుకోవాలనే చందాన అధికార పార్టీలో ఉన్న నాయకులు వారి కుటుంబాలకు మాత్రమే ప్రస్తుతం ఒంగోలులో ఇవ్వాలని చేపట్టిన 25 వేల ఇళ్ల పట్టాలలో పేర్లు చేర్చి పారదర్శకతకు దూరంగా పట్టాలను యుద్ధప్రాతిపదికన సిద్ధం చేస్తున్నారని తెలిపారు. అయితే అధికారులు పేదలకంటే నాయకులు ప్రతిపాదించిన జాబితాల్లోని వారికి ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. రెవెన్యూ అధికారులు నిరుపయోగంగా వున్న 12,000 పట్టాలు, త్వరలో ఇవ్వబోయే 25,000 పట్టాలకు ఒక అధికారిక కమిటీ వేసి హౌసింగ్ నిబంధనల ప్రకారం ఎస్.సి, ఎస్.టి, బి.సి, ఓ.సి.లలో ఇల్లు లేని నిరుపేదలకు నిష్పక్షపాతంగా కమిటీలో విచారించి పేదలకు పంపిణీ చేయాలని పిటీషన్‌లో పేర్కొన్నారు.

## 'రా కదలిరా'తో వైసిపి పతనం

**మొదటి పేజీ తరువాయి** అరాచకాన్ని వివరించి ప్రజలను చైతన్యం చేసేందుకు 'రా కదలిరా' పేరుతో అధినేత చంద్ర బాబు తారకరామా విజయభేరి ప్రాంగణంలో ఈనెల 17న సభ నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సభకు పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల నుంచి లక్షన్నరుకుపైగా ప్రజలు హాజరవుతారన్నారు. ప్రజా సంక్షేమం విస్మరించి, ప్రతిపక్ష పార్టీలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్న ప్రభుత్వ విధానాన్ని ఎండగట్టేందుకు ప్రజలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ సభతో వైసిపి ప్రభుత్వ పతనానికి నాంది పలకాలన్నారు.

**బాపట్ల జిల్లా క్లీన్ స్వీప్** :ప్రస్తుతం ఎమ్మెల్యే ఏలూరి నాయకత్వంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల కంటే బాపట్ల జిల్లాలో టిడిపి చాలా పటిష్టంగా ఉందని, రానున్న ఎన్నికల్లో జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో టిడిపి ఘన విజయంతో క్లీన్ స్వీప్ సాధించడం ఖాయమని పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు, మాజీ మంత్రి కొల్లు రవీంద్రలు అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా జిల్లా పార్టీ అభివృద్ధికి ఎమ్మెల్యే ఏలూరి కృషి అభినందనీయమన్నారు. వైసిపి దౌర్జన్యాలకు బెదరకుండా అక్రమ కేసులకు భయపడకుండా దీటుగా ఎదుర్కొని జిల్లాను ఎమ్మెల్యే ఏలూరి అగ్రస్థానంలో నిలిపారని రానున్న టిడిపి ప్రభుత్వంలో ఎమ్మెల్యే ఏలూరి కీలక స్థానం పొందుతారన్నారు. ఇంకొల్లు సభతో బాపట్ల జిల్లా దశ దిశ మారనుందని ప్రజలంతా రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు వెంట నడవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు నూకసాని బాలాజీ, మాజీ ఎమ్మెల్యేలు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, బీఎన్ విజయ్ కుమార్, బాపట్ల ఇంచార్జ్ నరేంద్రవర్మ, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ విజయకుమార్, చీరాల ఇంచార్జ్ కుమారుడు ఎం.అమర్నాథ్, టిడిపి రాష్ట్ర నాయకులు చిట్టి, వేముల కొండ శ్రీనివాస్, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి దయా బాబు, గునుగుంట్ల కోటేశ్వరరావు, తాత జయ ప్రకాష్, పిల్లి మాణిక్యరావు, సజ్జ హేమలత, పాల్గొన్నారు.

## కనుల పండువగా 'రా కదలిరా' భూమిపూజ



**మొదటి పేజీ తరువాయి** పాడటం కోసం ఈ సభ పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని బాపట్ల పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలు, జిల్లా లోనే మిగతా అన్ని ప్రాంతాల నుండి సుమారు లక్ష మందితో 'రా కదిలిరా' సభ జరుగు తుం దని, దానికి తగిన ఏర్పాట్లు అన్ని పూర్తి చేశామన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున సభను విజయవంతం చేయాలని కోరారు. మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ వైసిపి తట్టా బుట్ట సర్దుకుని ఇంటికి వెళ్ళటమే మిగిలిందని, తెలుగుదేశంపార్టీ వచ్చే ఎన్నికల్లో విజయఢంకా మోగిస్తుందన్నారు. బాపట్ల, ప్రకాశం జిల్లా ప్రజలు ఈ సభను పెద్ద ఎత్తున విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే, బిఎన్ విజయకుమార్, బాపట్ల తెలుగుదేశం ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్ర వర్మ, ఎంఎం అమర్నాథ్, పిల్లి మాణిక్యాలరావు, సజ్జ హేమలత, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు వీరయ్య, రంగయ్య, శంషుద్దీన్, శ్రీహరి, తాటి నాగేశ్వరరావు, ఆసోది సుబ్బారెడ్డి, కాసిం, ఆజాద్, సాంబయ్య సురేష్, వెంకట్రావు, నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

## పొగాకు బ్యారెన్‌లు దగ్ధం

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన నాగులుప్పలపాడులో గురువారం ప్రమాదవశాత్తు రెండు పొగాకు బ్యారెన్‌లు దగ్ధం అయ్యాయి. గ్రామానికి చెందిన తోకల రఘునాథ్ బాబు వారంలో క్యూరింగ్ జరుగుతున్న సమయంలో పచ్చాకు కర్రలు మొద్దు గొట్టంపై పడటంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి చీరాల నుండి వచ్చిన అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు.


## మున్సిపల్ కార్యాలయం - అద్దంకి

ఆర్.ఓ.సి. నెం. : 76/2020/ఎ1 తేది : 13-02-2024

**బహిరంగ వేలం పాటల ప్రకటన**

అద్దంకి మున్సిపాలిటి ఏరియాలో 2024-25వ సంవత్సరమునకు అనగా తేది : 01-04-2024 నుండి 31-03-2025 వరకు రోడ్డు మార్జిన్ / మార్కెట్ బయట రుసుములు (ఆసీలు) వసూలు చేసుకొనుటకు గాను తేది : 20-02-2024 సాయంత్రం 4.00 గంటలకు అద్దంకి మున్సిపల్ కార్యాలయము నందు బహిరంగ వేలం పాట జరుగును. సదరు పాటలో పాల్గొన దలచిన వారు రూ.50,000/-లు ధరావత్తుగా చెల్లించి రూ.2,00,000/- బ్యాంక్ లేదా ఇంటి పై సాల్వెన్సీ సర్టిఫికేట్ దాఖలు చేసి పాటలో పాల్గొనవలసి యున్నది. వేలం పాట నియమ నిబంధనలు కార్యాలయ పనివేళల యందు అడిగి తెలుసుకొనవలసినదిగా తెలియజేయడమైనది.

గమనిక : ఎటువంటి కారణము చూపకుండానే పాటను వాయిదా వేయుటకు లేదా రద్దు పరుచుటకు కమీషనర్ వారికి అధికారము కలదు.

కమీషనర్,
అద్దంకి మున్సిపాలిటి.

## పంచాయతీలో ప్రతి సమస్య పరిష్కారాన్ని కృషి



రేపల్లె, మేజర్‌న్యూస్: పంచాయతీలో గత దశాబ్దాల కాలం నుంచి పరిష్కారం కాకుండా ఉన్న సమస్యలను రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు సహకారంతో పూర్తి చేస్తున్నామని గ్రామ వైయస్సార్ పార్టీ ఇంచార్జ్ కనపర్తి రవికిరణ్ అన్నారు. బుధవారం పంచాయతీ పరిధిలో గల ఇందిరా కాలనీలో మండల పరిషత్ నిధులతో ములుగునీటిపారుదల కాలువలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రవికిరణ్ మాట్లాడుతూ తాము అధికారం చేపట్టే నాటికి గ్రామంలో రహదారులు మంచినీటి సమస్య మురుగు కాలువ సమస్య అధికంగా ఉన్నాయని రాజ్యసభ సభ్యులు సహకారంతో ఇప్పటికే సీసీ రోడ్ల నిర్మాణం మంచినీటి సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామని అందులో భాగంగానే డ్రైన్ లైన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు పంచాయతీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి నిరంతర శ్రమిస్తున్నామని అందులో భాగంగానే అన్ని సామాజిక వర్గాల వారు నివసించే ప్రాంతాల్లో రహదారులను పూర్తి చేయడానికి కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనపర్తి వసుమతి,మండల పరిషత్ ఉపాధ్యక్షులు రావు నెహ్రూ లక్ష్మీ ప్రభాకర్, వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య పుణ్యక్షేత్రానికి వెళ్ళొచ్చిన భక్తుడికి సన్మానం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: విశ్వహిందూ పరిషత్ బాపట్ల జిల్లా మహిళా అధ్యక్షురాలు బండ్రెడ్డీ రజిని ఆధ్వర్యంలో చీమల దీన్నే శివన్నారాయణ ను సన్మానించారు.బాపట్ల పట్టణం క్షీర భావనారాయణ స్వామి ఆలయ ప్రాంగ ణంలో శ్రీరామ జన్మభూమి అక్షింతల వితరణ కార్యక్ర మం విజయవంతం చేసి అనంతరం అయోధ్యలోని శ్రీరా మ విగ్రహ ఆవిష్కరణకు వెళ్లి స్వామివారి దర్శనం చేసు కుని స్వగ్రామానికి తిరిగి వచ్చిన సందర్భంగా విశ్వహి ందూ పరిషత్ ఆధ్వర్యంలో బాపట్ల విశ్వహిందూ పరిషత్ సంఘం ఘనంగా శాలువాతో పూలదండతో సత్కరించి శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి చిత్ర పటం బహుకరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ అంగల కుదురు నటరా జన్, నక్క పెరి రెడ్డి, గృహలక్ష్మి, బైరా పట్నం సింగారావు, శేషగిరి రావు, నుసుము సామ్రాజ్యం పాల్గొన్నారు.

## నేడు తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశాలు

వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాలు ఆయా మండల పార్టీ కార్యాలయాల్లో గురువారం జరుగుతాయని తెలుగుదేశం పార్టీ కార్యాల యం తెలియజేసింది.నియోజకవర్గం లోని మూడు మండలాల స్థాయిలో,పార్టీ సర్వసభ్య సమావేశాలు జరుగుతాయని పార్టీ కార్యాలయ సిబ్బంది బుధవారం తెలిపారు. ఉదయం 10 గంటలకు వేమూరు లోని పార్టీ కార్యాలయంలో, మధ్యాహ్నం గం 3 లకు అమృతలూరు లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో,సాయంత్రం గం 4 లకు చుండూరులోని బాబు కళ్యాణ మండపంలో సమావేశాలు నిర్వహిస్తారని తెలిపారు.మూడు మండ లాలలో జరిగే సమావేశాలకు మాజీ మంత్రి,టీడీపీ ప్యోలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద బాబు హాజరవుతారన్నారు.ఆయా మండలాల పరిధి నందలి గ్రామాల్లో ఉన్న వివిధ విభాగాల పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాలను జయప్రదం చేయాలని వారు కోరుతున్నారు.

# జగన్ను వదిలించుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు: విస్సం శెట్టి



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్రం నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వదిలించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి విస్సంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాలతో మండలంలో నాలుగవ రోజు ఆళ్ల వారి పాలెం పంచాయితీ, చెరుకుపల్లి టౌన్ లో మండల టిడిపి నాయకులు నిర్వహించారు. టిడిపి నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం జనసేన పార్టీ వదిలిన మేనిఫెస్టోలోని పథకాలు ప్రజలకు వివరిస్తూ గ్రామ వీధుల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా శీనివాసరావు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం హయాంలో ఎస్సీ ,ఎస్టీ, బీసీ ,ముస్లిం మైనార్టీలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి వ్యవస్థలన్నిటిని భ్రష్టు పట్టించారని ఆయన అన్నారు. ప్రజలపై ఇష్టానుసారంగా పన్నులు వేసి వారి నడ్డి విరిచారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి మండల పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమారస్వామి, క్లస్టర్ ఇన్చార్జులు ఎం ఆర్ కే మూర్తి, ఉయ్యూరు శివకృష్ణ, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు, నాగుల పున్నారావు, కందుల వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, నాగుల నరేంద్ర, పి శ్రీనివాస్ రెడ్డి, అక్కల రామసుబ్బారెడ్డి, దుర్గా రెడ్డి, వేము మోహన్ బాబు, సోమయ్య, ఏనుగుల కోటేశ్వరరావు, ఈ ఊరి దుర్గాప్రసాద్, గాది సాంబశివరావు, రావూరి అప్పయ్య, కోటయ్య స్వామి, దాసరి రమణ మాస్టర్, కృష్ణారావు, తాతా సీతయ్య, లచ్చిరామారావు, నాగుల రామకృష్ణ, కాటూరి శ్రీహరి, లచ్చి వెంకటేష్, సొంటి కోటయ్య, బెల్లంకొండ శ్రీను, వినకుంటి రామారావు, సొంటి సుబ్బయ్య, అట్ల శ్రీను, మేక ప్రసాద్, పెద్దపల్లి లీలా కృష్ణ, కుంభ శివయ్య, పెంద్ర వెంకటేష్, లంకి శెట్టి గోపి, దాసరి లక్ష్మీ పవన్ కళ్యాణ్, గులకారం పవన్, అన్నపురెడ్డి సాంబశివరావు, తురిమిళ్ళ పవన్, ఉప్పాల నాగేశ్వరావు, పి బాబురావు, కూరేటి రామదాసు, కూరేట్ శ్యామ్, కూరేటి మురళి నాగేశ్వరరావు, ఆళ్ల భాను, గాజుల ఓంకారం తదితరులు పాల్గొన్నారు.

## ఐకమత్యంతో పార్టీ గెలుపుకు కృషి చేయాలి: ఆనందబాబు



చుండూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల నేపథ్యంలో ఐకమత్యంతో పనిచేసి పార్టీ గెలుపుకు కృషి చేయాలని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. చుండూరు మండలంమోదుకూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీనాయకులతో,కార్యకర్తలతో బుధవారం ఆయన పాల్గొని మాట్లాడారు.రానున్న ఎన్నికల నేపథ్యంలో అందరూ సమన్వయం తో పనిచేయాలని దిశా నిర్దేశం ఆనంద బాబుచేశారు.రాష్ట్ర,మరియు వేమూరు నియోజకవర్గం అభివృద్ధి ని కాంక్షించే ప్రతి ఒక్కరు ఈ రెండు నెలలు కష్ట పడి పనిచేయాలన్నారు.మీ రంతా ఐక్యంగా పనిచేసి రోబోయే రోజుల్లో ఎన్నికలు ఎప్పుడు వచ్చిన తెలుగుదేశం పార్టీ-జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉమ్మడి గా కృషి చేసి పార్టీని విజయతీరాల కు చేర్చే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో వేమూరు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయ కర్త ఊసా రాజేష్, తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు,పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## 'మేమున్నాం సేవాసమితి' 40 మంది రక్తదానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో పుల్వమా దాడిలో వీరమరణం చెందిన జవాన్లను స్మరించుకుంటూ మేమున్నాం సేవాసమితి వారు ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరం.రక్తదాన శిభిరం ప్రారంభించి ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన జవాన్ల ఫోటోకి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఆర్మీ హాస్పిటల్ కన్నల్. గిద్దలూరు పరిసర ప్రాంతాలకు చెందిన 40మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మేమున్నాం సేవాసమితి అధ్యక్షులు చల్లా అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఈ రక్తదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్మీ ఉద్యోగులు మేమున్నాం సేవాసమితి సభ్యులు మొదలగు వారు పాల్గొన్నారు.

## ప్రేమికుల దినోత్సవం వికృతం కాకూడదు: కోట వెంకటేశ్వర రెడ్డి



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: ప్రేమికుల దినోత్సవం వికృతం కాకూడదని జనవిజ్ఞాన వేదిక సాంస్కృతిక విభాగం నాయకులు కోటా వెంకటేశ్వర రెడ్డి యువతీ, యువకులను కోరారు. జన విజ్ఞాన వేదిక సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో ఊరూరా జన విజ్ఞానం కార్యక్రమంలో భాగంగా బుధవారం బాపట్ల జిల్లా వెదుళ్ళపల్లి చైతన్య భవన్ లో బుధవారం సాయంత్రం ప్రేమికుల దినోత్సవ సందర్భంగా మానవుడే మహనీయుడు అనే అంశంపై జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ ప్రేమ ఒక మధురానుభూతి పెళ్లి ఒక సామాజిక బంధం అని అన్నారు. ప్రేమలు పెళ్లిళ్లు అనేది విశ్వవ్యాప్తంగా ప్రపంచంలో అన్ని దేశాల్లో అన్ని కాలాల్లో తరతరాలుగా మానవ సమాజం పరిణామం చెందుతూనే ఉందని వెంకటేశ్వర రెడ్డి వివరించారు. ప్రేమ స్నేహం ఆకర్షణల మధ్య తేడాలను యువత తెలుసుకొని నేటి యువత తప్పనిసరిగా గట్టి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. టీనేజ్ సినిమాలు, సోషల్ మీడియా ప్రభావం నేటి యువతీ యువకులపై అధికంగా చూపుతుందని వీటి పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆధునిక యువతి, యువకులకులో వాలెంటైన్స్ డే ఒక ఫ్యాషన్ గా మారిపోయిందని, కార్పొరేట్ వ్యాపారస్తులకు ఒక వ్యాపార సరుకుగా మారింద ని వెంకటేశ్వర రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎస్ కె సుభాని, కావూరి చంద్రారెడ్డి నక్క వీరయ్య, షేక్ యాసిన్ కర్ర రాజు, బ్రహ్మారెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్



దర్శి, మేజర్‌న్యూస్: పేద ప్రజలకు ఆపన్న హస్తం సి.యం. రిలీఫ్ ఫండ్ అని మాజీ ఎమెల్యే, నియోజకవర్గం వైకాపా ఇంచార్జ్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి అన్నారు. మండలం బోట్లపాలెం గ్రామానికి చెందిన గొల్లపాటి ప్రసాద్‌కి సియం రిలీఫ్ ఫండ్ నుండి 60 వేల రూపాయలు, గల్లేపోగు బక్క రామయ్యకు 50 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను దర్శి నియోజకవర్గం ఇంఛార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అందించారు. పేద మధ్య తరగతి కుటుంబాలను ఆదుకోవడం కోసం ముఖ్య మంత్రి జగనన్నా ఎప్పుడు సిద్దంగా వుంటారని అన్నారు.

## బ్యాంకు నూతన సౌకర్యాలు ప్రారంభించిన కోన రఘుపతి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఆధునికరించి డిపాజిటర్స్, ఖాతాదారుల సౌలభ్యం కొరకు నూతన లాకర్ సౌకర్యం, నూతన కౌంటర్ కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి విచ్చేసి బ్యాంకు నందు స్ట్రాంగ్ రూమ్, లాకర్స్ సదుపాయము ప్రారంభించారు.ఈ సందర్భంగా కోన మాట్లాడుతూ బ్యాంకు నందు స్ట్రాంగ్ రూమ్ లాకర్ సదుపాయం కల్పించినందుకు బ్యాంక్ వారిని ప్రశంసించి నేటి ఆధునిక వాణిజ్య బ్యాంకు లతో సమానంగా బ్యాంకు అభివృధి చెందవలేనని ఖాతదారులు ఈ సౌకార్యములు సద్వినియోగం చేసుకొనవలసినదిగా కోరారు.చరిత్ర కలిగిన బ్యాంకు గా బాపట్ల అర్బన్ బ్యాంకును కొనియడినారు. ఈ కార్యక్రమములొ బ్యాంకు చైర్మన్ గర్నెపూడి వెంకటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు శాసనసభ్యులవారిని దుస్సాలువా, పూల మాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సహకార శాఖ అధికారి అసిస్టెంట్ రిజిస్టర్ రవి, బ్యాంకు డైరెక్టర్స్ బొమ్మిశెట్టి హరనాథ మురళి, బి. సంగమేశ్వర శాస్త్రీ, ఇనుపగోళ్ళ రంగారావు, పులిపాక రఘురామ్ అడ్వకేట్, పాత్రికేయుడు కోటి ఉమామహేశ్వర రావు, ఆనంద్,బ్యాంకు సెక్రటరీ ఇంచార్జి ఏ. గోపాల్, బ్యాంకు సిబ్బంది, బ్యాంకు ఖాతదారులు, డిపాజిటర్స్,బ్రాహ్మణ సమాఖ్య ప్రెసిడెంట్ హరి ప్రకాష్, సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## మృతులు కుటుంబానికి అండగా ఉంటా: గరికపాటి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మృతుల కుటుంబానికి అండగా ఉంటామని, వారి కష్టాలలో పాలు పంచుకుంటామని దర్శి జనసేన నాయకులు గరికపాటి వెంకట్ అన్నారు. మండలం లోని ఈదర గ్రామానికి చెందిన ప్రమాద వశత్తు బావిలో పడి మృతి చెందారు. నియోజకవర్గం జనసేన నాయకులు గరికపాటి వెంకట్ నాగేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. ముండ్లమూరు ఎస్‌టి కాలనికి చెందిన యాాసిరి శివయ్య అనారోగ్యంతో మృతి చెందారు. జనసేన నాయకులు గరికపాటి వెంకట్ శివయ్య కుమారులు అంకమ్మ రావు, వీరంజనేయులు పరామర్శించి, ఆర్థిక సాయం చేసి, వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## మార్చి 9న లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ పడేలా చూడాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: న్యాయవాదులతో సమీక్ష సమావేశం మార్చి 9న జరుగు జాతీయ లోక్ అదాలత్ గురించి గిద్దలూరులోని న్యాయ వాదులతో గిద్దలూరు ఆడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా ధానమ్మ సమీక్ష నిర్వహించారు. జాతీయం లోక్ అదాలత్‌లో ఎక్కువగా సివిల్ కేసులు మరియు రాజీ పడదగిన క్రిమినల్ కేసులను ఇరు వర్గాలతో మాట్లాడి రాజీ చేయవలసినదిగా కోరారు. లోక్ అదాలత్‌లో రాజీ పడిన కేసుల్లో ఇరు వర్గాల వారికి సమన్యాయం జరుగునని మరియు వాళ్ళ సమయం, డబ్బు ఆదా అగునని తెలియజేశారు. అలాగే రెవిన్యూ, బ్యాంక్, బి.యస్.న్.ఎల్, మునిసిపల్‌కు సంబంధించిన కేసులు కూడా ప్రీలిటీగేషన్ ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షలు యస్.కె.యాసిన్ బాషా, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర పోటీలో వాలీబాల్ విజేతగా బాపట్ల టీం



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ శాసనసభ సభ్యుడు కోన రఘుపతి స్వగృహంలో ఆడుదాం ఆంధ్ర పోటీలో మొదటి స్థానం సాధించిన క్రీడాకారులను సన్మానించారు. 13 ఫిబ్రవరి విశాఖలో జరిగిన స్టేట్ లెవల్ ఆడుదాం ఆంధ్రా పోటీల్లో వాలీబాల్ ఫైనల్ మ్యాచ్ మొదటి స్థానం లో నిలిచిన బాపట్ల నియోజ కవర్గంలోని బాపట్ల మండలం బేతపూడి గ్రామ టీం ని సత్కరించి అభినందనలు తెలిపారు బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి. ఈ సన్మాన కార్యక్రమంలో క్రీడాకారులతో పాటు వారి తల్లిదండ్రు లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమమే వైసిపి లక్ష్యం

- ఆమంచి కృష్ణమోహన్



మార్టూరు, మేజర్‌న్యూస్: అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం పని చేస్తుందని చీరాల మాజీ శాసనసభ్యులు పర్చూరు వైకాపా సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. బుధవారం మండల పరిధిలోనే బొల్లాపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం,వైయస్ఆర్ రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్ ప్రారంభోత్సవానికి ఆమంచి శ్రీకారం చుట్టారు. అనంతరం బొల్లాపల్లి గ్రామంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ 4 సంవత్సరాల 5 నెలల కాలంలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న విధానం ప్రతి గడప గడపలో మహిళల నుంచి విశేష స్పందన లభించింది. ఆయన వైయస్సార్ ఆసరా చెక్కులు డ్వాక్రా మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బొల్లాపల్లి గ్రామ సర్పంచ్ నార్నే సింగా రావు, ఉమ్మడి ప్రకాశం జిల్లా మాజీ పాలు డైరీ చైర్మన్ ఉప్పలపాటి చెంగలయ్య, కోల లపూడి మాజీ జడ్పిటిసి తాటి వెంకటరావు, మార్టూరు మండల కన్వీనరు పఠాన్ కాలేశావలి, మార్టూరు ఎంపీపీ భర్త బణావత్ బాబు నాయక్, మార్టూరు మండల జెసిఎస్ కన్వీనర్ గర్నెపూడి రవి చందు,జిల్లా వక్ఫు బోర్డు కార్యదర్శి గడ్డం మస్తాన్ వలి, కారుచొలా సులమాన్, రాజానాయక్, బొబ్బేపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు ఉప్పలపాటి అనిల్ చౌదరి, డేగర్ల మూడి గ్రామ సర్పంచ్ వీరయ్య చౌదరి, వలపర్ల వైసిపి నాయకులు షేక్ అజీమ్, అడపా సుధాకర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పం చులు, ప్రజా ప్రతినిధులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విబేధాలు పక్కన పెట్టండి

- సమన్వయంతో పని చేసి శివ గెలుపుకు కృషి చేయండి - బాలినేని
- వైకాపాతోనే అభివృద్ధి సాధ్యం
- పతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించిన జగనన్నా - చెవిరెడ్డి
- దర్శిలో వైకాపా కార్యాలయం ప్రారంభోత్సవంలో నేతలు



దర్శి, మేజర్‌న్యూస్: స్థానిక వైకాపా నేతలు విబేధాలును సమన్వయం అందరు కలసి పని శివ ప్రసాద్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలని మాజీ మంత్రి ఒంగోలు ఎమెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి అన్నారు. దర్శి లో వైకాపా కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో బాలినేని, జిల్లా రిజనల్ కోఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, జడ్‌పి ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, నియోజకవర్గం ఇంచార్జ్ శివ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ పార్టీ లో విబేధాలు మంచిది కాదని, చిన్న చిన్న మనస్పర్థలు ఉంటే మాట్లాడుకొని సమస్యలను పరిష్కరించుకొని శివ ప్రసాద్ రెడ్డిని గెలిపించాలని కోరారు. 2004లో స్వాతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన బూచేపల్లి సుబ్బారెడ్డి ని గెలిపించారు. అని 2009లో శివ ప్రసాద్ రెడ్డిని గెలిపించారాని 2019లో సుబ్బారెడ్డి అనారోగ్యం తో ఉండటం వలన పోటీలో లేరని అన్నారు. ఉమ్మడి ప్రకాశంలో 10ఎమెల్యే స్థానాలు గెలవ బోతున్నామని, ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గంలో గెలుస్తామని అన్నారు. రీజనల్ కో ఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను జగనన్న అందిచ్చారని అన్నారు. పేద ప్రజలే వైసిపీకి అండ అని, పేద ప్రజలు మనస్సులో చిరస్తాయిగా జగనన్నా నిలిచాడని అన్నారు. మరలా జగన్‌ను సియం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యకర్తలు రెండు నెలలు పాటు కష్టపడి పనిచేసి వైకాపాను అధికారంలోకి తీసుకు రావాలని కోరారు. బాలినేని, చెవిరెడ్డికి కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం బాలినేని, చెవిరెడ్డిలను శివ ప్రసాద్ రెడ్డి ఘనంగా సన్మానించారు.

## యానాదులకు చట్ట సభల్లో ప్రాతినిధ్యం కల్పించాలి: మాణికల



కర్లపాలెం, మేజర్‌న్యూస్: యానాదులకు చట్ట సభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని యానాది సంఘాల మహా కూటమి రాష్ట్ర అడ్వైజర్ ,హైదరాబాద్ మెట్రో ఐ ఆర్ ఈ ఎస్ చీఫ్ ఇంజనీర్ మాణికల ఏడుకొండలు అన్నారు. కర్లపాలెం ఆర్య వైశ్య కల్యాణ మండపంలో మహాసభ ప్రతినిధి యాకశిరి నరసింహారావు ఆధ్వర్యంలో యానాదుల రాష్ట్ర మహాసభ బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఏడుకొండలు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు అయి నప్పటికీ ఆశించిన స్థాయిలో యానాదులు అభివృద్ధి చెందలే దన్నారు. నేటికి యానాదులకు రేషన్ కార్డులు ఆధార్ కార్డులు లేవన్నారు.యానాదుల ఎక్కువగా చదువుకో కపోవడం వల్ల సంక్షేమ పథకాలు వారికి చేరడం లేద న్నారు.యానాధులు గడుపుతున్న దుర్భర జీవితాలను అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రం స్థాయిలో పరిశీలించి వారికి సంక్షేమ పథకాలు అందేవిధంగా చూడవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తొలుత ఆర్యవైశ్య మండపంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఐలాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యానాది సంఘాల మహా కూటమి రాష్ట్ర అధ్యక్షులు బాపట్ల వెంకటపతి ,ప్రధాన కార్యదర్శి పరమాల గోపి ,వర్కింగ్ ప్రెసిడెంట్ పొట్లూరి లక్ష్మయ్య ,సరస్వతమ్మ, చీఫ్ అడ్వైజర్ ఈగ శ్రీనివాసరావు, అధికార ప్రతినిధి యాకశిరి నరసింహారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోసాని రాంబాబు ,మహిళా ఉపాధ్యక్షరాలు గోసాని అరుణ ,బాపట్ల జిల్లా అధ్యక్షులు బొజ్జా ఈశ్వర్ , చల్లం చర్ల ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రావూరి శ్రీనివాస రావు, తుమ్మా కొండలు, గోసాని తిరుపతమ్మ, ,జీవన్ బాబు, కోనేటి సుందరమ్మ, తలపల జీవన్ బాబు పాల్గొన్నారు.

## మహిళ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి: డిబిఆర్సి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: మహిళల రక్షణ చట్టాలు, హక్కుల గురించి మరియు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందడం గురించి సెర్ప్ మరియు దళిత బహుజన రిసోర్సెంటర్ స్థానిక ఎన్జీవో హెూం లో జిల్లాస్థాయి శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిఆర్డిఏ డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్ యూ సుబ్బారావు మాట్లాడుతూ బాల్యంలో ఆడబిడ్డలకు వివాహాలు చేయరాదని అన్నారు. ప్రతి మహిళ తల్లిగా, భార్యగా, బిడ్డగా ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్న మన దేశం లో ఆడపిల్లలను రక్షించుకునేందుకు నేటికీ చట్టాల మీద ఆధారపడవలసి రావడం దురదృష్టకరమని అన్నారు. నేటి సమాజ అభివృద్ధిలో స్త్రీ పాత్ర ఎంతో ప్రముఖమైనదని కొనియాడారు, ప్రతి మనిషి మహిళా అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. బాల్య వివాహాల నిరోధక చట్టం గురించి మరియు గృహహింస వ్యతిరేక చట్టం గురించి వివరంగా తెలియపరచిచారు. దళిత బహుజన రిసోర్సె పర్సన్ మహిళా కన్వీనర్ హేమలత మాట్లాడుతూ సమాజాభివృద్ధిని సమాజంలో మహిళల అభివృద్ధితో లెక్కిస్తానని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్న మాటలను గుర్తు చేశారు. మహిళలు లేని సమాజాన్ని ఊహించడం సాధ్యం కాదని అన్నారు. అలాంటి ఈ సమాజంలో ఆడపిల్లల పట్ల వివక్షత హేయం అన్నారు. ఆడబిడ్డ పెళ్లి కోసం కాదు చదువు కోసం అని ప్రతి తల్లిదండ్రి గుర్తుతెరగాలని అన్నారు. సమాజంలో మహిళల పట్ల లైంగిక వేధింపులు పరిపాటిగా మారాయని వీటిని నివారించేందుకు ఉన్న చట్టాలను మహిళలు అవగాహన కలిగి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ గా మహిళల్లో అవగాహన పెం పొందించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిబిఆర్సి రీజినల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వ రరావు మెప్మా రిసోర్స్ పర్సన్ సరోజిని రోజ్ సంస్థ ప్రతినిధి ప్రసాద్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గుదె రాజారావు, కొచ్చర్ల వినయ్ కుమార్ డిబిఆర్సి ఏరియా కోఆర్డినేటర్లు వి భగవాన్‌దాస్, పి.వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోన



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండల పరిధిలోని దమ్మనవారిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన వైయస్సార్ హెల్త్ వెల్నెస్ సెంటర్ ను ఎమ్మెల్యే కోన రఘుపతి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు ఏడుకొండలు, ఎంపీపీ యారం వనజ, ఏఎంసీ చైర్మన్ దొంతి బోయిన సీతారామిరెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ కేసాని వరప్రసాద్, మందపాటి పరమానందకుమార్ ,తాజ్ ,శివారెడ్డి , బావన్నారాయన, యారం ఇస్సాకు, సుబ్బారావు ప్రజాప్రతినిధులు వైఎస్ఆర్సిపి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ హర్షిణి విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం



మార్టూరు, మేజర్‌న్యూస్: వసంత పంచమి సందర్భంగా శ్రీ హర్షిణి ఒలంపియాడ్ స్కూల్ నందు 42 మంది విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో హర్షిణి చైర్మన్ గోరంట్ల కవిత, రవికుమార్, ప్రిన్సిపాల్ గడ్డం ఆంజనేయులు, హెడ్మాస్టర్ కందిమల్ల నిర్మల, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీ వరిసిద్ధి వినాయక ఆలయ పునః ప్రతిష్టకు భూమి పూజ



రేపల్లె మేజర్ న్యూస్: రేపల్లె పట్టణం ఆరో వార్డు పరిధిలో గల పురాతన శ్రీ వరి సిద్ధి వినాయక ఆలయం పున ప్రతిష్టకు బుధవారం రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాల నుంచి దేవాలయం అతి పురాతనమైనదిగా శిథిలావస్థకు చేరుతుంది అని భయంతో తన దృష్టికి సమస్యను తీసుకొచ్చారని తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు వారితో మాట్లాడి 26 లక్షల రూపాయలు మంజూరు చేయించామని తెలిపారు ఆధ్యాత్మిక చింతన కోసం ఆలయాలు చాలా అవసరం అని అలాంటి వాటిని నిర్మించుకోవడానికి దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు ప్రతి ఒక్కరు నియమ నిష్టలతో ఆలయ నిర్మాణం పూర్తి కొరకు పూజలు నిర్వహించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ఈవూరి గణేష్,బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జున రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టమంగ, వైస్ చైర్మన్లు గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్,తూనుగుంట్ల కాశీ విశ్వనాథ గుప్తా, మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవగిరి సాంబశివరావు, రేపల్లె నియోజకవర్గం సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు మండలి అంజయ్య, కౌన్సిలర్ లు అకిశెట్టి భార్గవి నాగరాజు, రెడ్డి శివశంకర్, తులసీదుర్గాప్ర సాద్,బేతపూడి కోటేశ్వరరావు, చదలవాడ శ్రీనివాసరావు,నీలా లక్ష్మణ బాబు,జమీర్, కరిముల్లా,ఉల్లంగుంట వెంకటేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపిని ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితులు లేవు

## రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబునాయుడు తోనే సాధ్యం

## బాబు షూరీటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో కందుల విఘ్నేష్ రెడ్డి





పొదిలి, మేజర్ న్యూస్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, రానున్న ఎన్నికల్లో టిడిపిని అధికారంలోకి తెచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మార్కాపురం మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి తనయుడు విఘ్నేష్ రెడ్డి అన్నారు. బుధవారం 3 వార్డులో రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల విఘ్నేష్ రెడ్డి కి ప్రజలు నీరాజనాలు పలికారు. మహిళలు తిలకం దిద్ది,హారతులు పట్టారు. ఈ సందర్భంగా కందుల ఆయన తనయుడు విగ్నేశ్వర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యమని అన్నారు. ఒక్క అవకాశం పేరుతో వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసిందని విమర్శించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలుగుదేశం పార్టీ అధికారం తెచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కాటూరి పెద్దబాబు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ ,రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, మండల కన్వీనర్లు మీగడ ఓబులరెడ్డి, పట్టణ కన్వినర్ ముల్లా ఖుద్దూస్,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్, మాజీ సర్పంచ్ లు కాటూరి చినబాబు,స్వర్ణగీత, మాజీ శివాలయం చైర్మన్ సమంతపుడి నాగేశ్వరరావు ,జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ గౌస్ బాష, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శీను, మండల యూత్ అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు, గొట్ల గట్టు సర్పంచ్ పెరికే సుఖదేవ్ ,రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ఎం బాష, జిల్లా లీగల్ సెల్ అధికార ప్రతినిధి షేక్ షాబీర్, మహిళ నాయకురాలు సోమిశెట్టి శ్రీదేవి,మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్,మాజీ ఎంపిటిసిలు ఇమాంసాహెబ్, గాలిముట్టి నరసింహారావు, తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మహిళా నాయకులు షేక్ షహనాజ్ బేగం, షేక్ మెహరున్నీసాబేగం,మాజీ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు షేక్ షబ్బీర్,మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున, షేక్ షాహీద్, వీరిశెట్టి సురేష్,మైనార్టీ నాయకులు ఖల్నాయక్,షేక్ మౌలాలి,పంచాయతీ జిలానీ,ముల్లా బుచ్చిబాబు,ముల్లా రబ్బానీ, దివ్వెల మురళి, రోల్ల శీను, మావిళ్ళపల్లి వెంకటేశ్వర్లు ఎంపి మాజీ వార్డ్ సభ్యులు జ్యోతి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన వైద్య సేవలు వైసిపి పభుత్వ లక్ష్యం



కనిగిరి, మేజర్న్యూస్: పేదలకు ఉచితంగా నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలన్నదే వైసీపి ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు.బుధవారం కనిగిరి పట్టణంలోని 3వ సచివాలయం పరిధిలోని కనిగిరి ప్రభుత్వ బాలుర పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా గ్రామాల్లోనే వైద్య పరీక్షలు చేసి జబ్బులను గుర్తించి ప్రభుత్వమే ఉచితంగా వైద్యం చేయిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం జరుగుతుందన్నారు. వైద్య శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్య రావు, వైద్య అధికారులు డాక్టర్స్ ఫణి కుమార్, డాక్టర్ సృజన తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై కోటయ్యకి పలువురు అభినందనలు

పొదిలి, మేజర్న్యూస్: నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన కోటయ్యకు పలువురు వైసిపి నేతలు అభినందనలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు అందచేసి శుభాకాంక్షలు అందచేశారు. ఈ కార్యక్రమంలో కంబాలపాడు మాజీ సర్పంచ్ వైకాపా బీసీ సెల్ నాయకులు పులిగోల్ల శ్రీనివాస్ యాదవ్ ఎస్సీ సెల్ మల్లపురం నరసింహులు, బోనం బ్రహ్మ రెడ్డి, లోమడి సూర్యనారాయణ, గుంటూరు నాగిరెడ్డి, ప్రసాదు తదితరుల పాల్గొన్నారు.



## అన్నాకు ఘన స్వాగతం

పొదిలి, మేజర్న్యూస్: పట్టణానికి వచ్చిన మార్కాపురం వైసిపి ఇన్చార్జి, శాసనసభ్యులు అన్నా రాంబాబుకు ఘన స్వాగతం పలికారు. పార్టీ కార్యకర్తలు శాలువా, పూలదండలతో సత్కరిస్తూ కార్యకర్తలు అభిమానాన్ని చాటుకున్నారు. అన్నా రాంబాబు రాకతో భారీగా కార్యకర్తలు అభిమానులు



తరలివచ్చారు. స్వాగతం పలికిన వారిలో మర్రిపూడి ఎంపిపి వాక వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి జి.చెన్నారెడ్డి, పట్టణ అధ్యక్షురాలు నూర్జహాన్ బేగం, మండల కన్వీనర్ హనీమూన్



శ్రీనివాస్ రెడ్డి, పట్టణ మండల వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## ఏల్చూరు బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే గొట్టిపాటి

సంతమాగులూరు, మేజర్న్యూస్ : మండలంలోనిఏల్చూరు గ్రామం వద్ద కస్తూర్బా గాంధీ పాఠశాల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు బాధితులు మృతి చెందగా స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ స్థానిక ఎస్సై సురేష్ మరియు బాధ్యత కుటుంబాలతో చర్వాణిలో సంభాషించి బాధితుల ఆరోగ్య విషయాలను తెలుసుకున్నారు.



## టిడిపి రా కదలిరా సభకు భూమి పూజ

ఇంకొల్లు, మేజర్న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఇంకొల్లులో నిర్వహిస్తున్న రా కదలిరా సభకు బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు ఏలూరి సాంబశివరావు అధ్యక్షతన బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పర్చూరు శాసన సభ్యుడు ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ ఈ నెల 17ఇ తేది శనివారొ నారా చంద్రబాబునాయుడు ఇంకొల్లులో సభ నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఇంచార్జి వేగేశన నరేంద్రవర్మ, చీరాల ఇంచార్జి ఎంఎం కొండయ్య తనయుడు అయిన యం గౌరీ అమర్నాధ్, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, కనిగిరి ఇంచార్జి ఉగ్ర నరసింహారెడ్డి, సంతనూతలపాడు ఇంచార్జి బిఎన్ విజయ్కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు, విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షుడు గోనుగుంట్ల కోటేశ్వరరావు తదితర నాయకులు, కార్యకర్తలున్నారు.

## పేద ప్రజలు మనస్సులో చిరస్థాయిగా నిలిచిన జగనన్న

### - సాయి నగర్లో ఎన్నికల ప్రచారంలో బూచేపల్లి

దర్శి, మేజర్న్యూస్: రాష్ట్రంలోని పేద ప్రజలు గెలుచుకున్న నాయకుడు జగనన్న అని, పేద ప్రజలు అండ వైకాపా కే ఉందని జడ్పి ఛైర్పర్సన్



బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. సాయి నగర్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకాయమ్మ మాట్లాడుతూ సంక్షేమ, అభివృద్ధి అనేది రెండు కళ్లుగా భావించి అభివృద్ధి చేసిన ఘనత జగన్కే దక్కుతుందని అన్నారు. నియోజకవర్గం ఇంచార్జ్ శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తనను ఆదరించి ఓట్లు వేసి గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని అన్నారు. కార్యక్రమంకు ముందుగా చర్చ్లో ప్రార్ధనలు చేశారు. ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.

## ఘనంగా జడ్పి పాఠశాలలో సరస్వతి దేవి 2వ వార్షికోత్సవం

పొదిలి, మేజర్న్యూస్: ప్రభుత్వ ఉన్నత పాఠశాల,(బాలుర) పొదిలి నందు బుధవారం పంచమి సందర్భంగా పాఠశాలలోని సరస్వతి దేవి అమ్మవారికి రెండవ వార్షికోత్సవం సందర్భంగా ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దోర్నాల వరలక్ష్మమ్మ, మోర రాజ్యలక్ష్మి, మల్లేశ్వరి, పాఠశాల హెచ్ఎం కరిమున్ బీబీ, ఎంఈఓ 1 శ్రీనివాస రెడ్డి, ఎంఈఓ2 పి.నాగలక్ష్మి, జిహెచ్ఎస్ గర్ల్స్ హెచ్ఎం కుమార్ రెడ్డి, స్టాఫ్ సభ్యులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. భోజనం అందించిన దాతలు మొల్లల శ్రీనివాసరెడ్డి, దోర్నాల వరలక్ష్మమ్మ, కురిచేడు శ్రీనివాసరావు, మల్లేశ్వరి, భోజన కార్యక్రమం అనంతరం టౌన్ సీఐ మల్లికార్జున్ రావు, ఎస్సై కోటయ్య, నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, ఏఈ భూపాల్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీ రావు, పంచాయితీ సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ జిలానిని దోర్నాల వరలక్ష్మమ్మ ఘనంగా సన్మానించారు.



# వైసిపి ప్రభుత్వంలో సిమెంట్ రోడ్డు కూడా వేయలేకపోయారు



## తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్రవర్మ

బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: జాతీయ తెలుగుదేశంపార్టీ, జనసేన పార్టీ సంయుక్తంగా ఇంటింటికి తెలుగుదేశం మీ మాట-నా బాట, జనసేన టిడిపి జనబాట కార్యక్రమం బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్రవర్మ ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలోని 13వ వార్డు యాదవ పాలెంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులతో కలిసి వెళ్లి టిడిపి, జనసేన ఉమ్మడి మినీ మేనిఫెస్టోను మహిళామణులకు వివరిం చారు. అనంతరం తన గురించి వివరించే పుస్తకం మరియు చీర,చేతి సంచి ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. ఈ సంధర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో గ్రామాలలో ఒక్క సిమెంట్ రోడ్డు కూడా వేయలేక పోయారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నపుడు ప్రతి వార్డులో సిమెంట్ రోడ్డు లు వేసామన్నారు. బాపట్ల పట్టణంలోని మెయిన్ రోడ్డు ఒక్కటి వేసి గొప్పలు చెప్పుకుంటున్నారు.బాపట్ల పట్టణము లో ఒకే ఒక పెట్రోల్ బంక్ మాత్రమే వుంది. పాత బస్టాండ్‌లో వున్న పెట్రోల్ బంక్ తీసేసి అనుమతులు ఇవ్వకుండ కోన రఘుపతి పెట్రోల్ బంక్ లోనే పెట్రోల్ పోసుకోవాలనే ఉద్దేశం తో నేటి వరకు అనుమతులు మంజూరు చేయలేదు.

ఒక వైపు ఇసుక దోపిడీ చేస్తున్నారు మరోవైపు గంజాయి ప్రతి చోట దొరికే పరిస్థితి ఏర్పడింది ఆ గంజాయి మత్తు లో యువకులు బాపట్ల పట్టణంలో హత్యలు జరుగుతున్నాయి.గంజాయి బాపట్ల గా అవ్వటానికి ముమ్మాటికీ కోన రఘుపతి కారణం ? ఒక్క ప్రక్కన జగనన్న కాలనిలో అవినీతి ఇలా ఒక్కటి ప్రతి వ్యవస్థను అవినీతిమయం చేసారు. ప్రజలు అంతా గమనిస్తు న్నారు. రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ బాపట్లలో భారీ మెజారిటీ తో గెలవటం ఖాయం.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## చెన్నకేశవస్వామి రథోత్సవ బ్రోచర్‌ను ఆవిష్కరించిన మాగుంట

ఒంగోలు, మేజర్‌న్యూస్: నేడు ఒంగోలులోని కేశవస్వామిపేటలో శ్రీ ప్రసన్న చిన్నకేశవస్వామి, శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వార్ల దేవస్థానం వారు రథసప్తమి పర్వదినం సందర్భంగా శ్రీ ప్రసన్న చెన్నకేశవస్వామి వారికి రథోత్సవం, సప్త వాహన సేవలు, రథోత్సవం తదితర కార్యక్రమాలకు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డిని మాగుంట రాఘవ రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. బుధవారం ఒంగోలులోని ఆయన కార్యాలయంలో మాగుంటను కలిశారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

## 28వ డివిజన్‌లో 'స్త్రీ శక్తితో శచీదేవి'



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని 28వ డివిజన్‌లో మహిళలతో మమేకం స్త్రీ శక్తితో శచీదేవి ప్రతి గడపకు తిరుగుతూ స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ఇప్పటివరకు డివిజన్లో జరిగిన అభివృద్ధి పనులు గురించి వివరిస్తూ జరగాల్సిన పనుల గురించి తెలుసుకొని వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు అందిస్తున్న నవరత్న పథకాల గురించి వివరించారు. ఈ పథకాలన్నీ కొనసాగాలంటే మరల మన ఒంగోలు నియోజకవర్గానికి బాలినేని శ్రీనివాస రెడ్డిని శాసనసభ్యులుగా గెలుపొందించుకొని, తద్వారా మరలా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని ఎన్ను కోవాల్సిన బాధ్యత మన మీద ఉందని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నీలం రాజు సరోజ, డివిజన్ అధ్యక్షులు,మరియు స్థానిక నాయకులు కార్యకర్తలు వాసాన్న అభిమానులు పాల్గొన్నారు.

# దామోదరం సంజీవయ్యకు 'భారతరత్న' ఇవ్వాలి

## మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దారా అంజయ్య డిమాండ్

ఒంగోలు, మేజర్‌న్యూస్: దళిత రాజకీయ సంజీవని దామోదరం సంజీవయ్యకు భారతరత్న ఇవ్వాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దారా అంజయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104వ జయంతి సందర్భంగా కలెక్టరేట్ ఎదురుగా ఉన్న సంజీవయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.



ఈ సందర్భంగా దారా అంజయ్య మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో కడు పేదరికంలో జన్మించిన దామోదరం సంజీవయ్య కేంద్ర మంత్రి గానే కాకుండా అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేయడం సంజీవయ్య మేధస్సుకు, ప్రతిభకు, నిజాయితీకి నిదర్శనం అన్నారు. ముఖ్యమంత్రిగా పని చేస్తున్న కాలంలో మహిళలకు వృద్ధాప్య, వితంతు పెన్షన్లు ప్రవేశపెట్టిన ఘనత సంజీవదే అన్నారు. కార్మికులకు సంవత్సరంలో ఒక నెల జీతం బోనస్‌గా ఇప్పించిన చరిత్ర కూడా సంజీవదేనన్నారు. అప్పటి దేశ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ చేత సంజీవయ్య సార్ అని పిలిపించుకున్న ఘనత దళితుడైన సంజీవయ్యకే దక్కిందన్నారు. 51 ఏళ్ల వయసులో దామోదరం సంజీవయ్య ఆకస్మికంగా మరణించారు. సంజీవయ్య రాజకీయ జీవిత చరిత్ర ఈనాటి రాజకీయ నాయకులకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు శ్రీనివాసరావు ముత్తన్న పోతురాజు దారా బాల దేవరపల్లి గోపి కసుకుర్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 16న శ్రీగిరిలో విశేష ఆదిత్య హోమం



ఒంగోలు, మేజర్‌న్యూస్: రథ సప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 16వ తేదీ శుక్రవారం ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు జ్వాలా రామారావు, కార్య నిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తల మండలి ప్రతినిధులు వెల్లడించారు. శుక్రవారం ఉదయం 6 గంటలకు అభిషేకం, 9 గంటలకు శ్రీవారికి సూర్యప్రభ వాహన సేవ, 9:30కు విశేష ఆదిత్య హెూమం జరుగుతాయి.

భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఆదిత్య హెూమంలో పాల్గొన దలచిన భక్తులు శ్రీగిరి దేవస్థానం కార్యాలయంలో సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

# ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి

### గ్రామాలలో పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోండి

### జగనన్న కాలనీలోని ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయండి

### ప్రజల నుంచి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించండి

### జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా



బల్లికురవ, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిపాలన అందుబాటులోకి తీసుకువచ్చారని తద్వారా ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని బాపట్ల జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అన్నారు. బుధవారం మండల కేంద్రమైన బల్లికురవ జిల్లా పరిషత్ హైస్కూల్లో కలెక్టర్ రంజిత్ బాషా అధ్యక్షతన జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్థాయి నుండి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.ప్రజల నుండి వినతి పత్రాలు తీసుకొని రిజిస్ట్రేషన్ చేసేందుకు గ్రామాల వారీగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు.ప్రత్యేక కౌంటర్ల ద్వారా వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులను సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం పోర్టల్ ద్వారా వచ్చిన అర్జీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి నిర్దేశిత గడువులోగా సమస్యను పరిష్కరించాలన్నారు. జెకెసి ద్వారా మండలంలో 428 దరఖాస్తులు రాగా వాటిలో 353 దరఖాస్తులు పరిష్కారమయ్యే అన్నారు. 46దరఖాస్తులు పునరావృతం అవుతున్నాయని తక్షణమే పరిష్కరించాలన్నారు. మరో 30 దరఖాస్తులు పెండింగ్లో ఉండటం పై ప్రత్యేకంగా ఆరా తీసి సమస్యలు పరిష్కరించే విధంగా అధికారులకు దిశ నిర్దేశం చేశారు. మండలంలోని ఎనిమిది పంచాయతీలలో పారిశుధ్యం అధ్వానంగా ఉందని ఫిర్యాదులు అధికంగా వచ్చాయని తక్షణమే పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నూతనంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీలోని ఇళ్ల నిర్మాణం లబ్ధిదారులకు అవగాహన కల్పించి పెండింగ్లో ఉన్న ఇళ్లను త్వరగా పూర్తి చేయించాలన్నారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చదువుకుంటున్న ముక్తేశ్వరం చెన్నుపల్లి విద్యార్థులు స్కూల్ కు రావటానికి ఇంటికి వెళ్ళడానికి బస్సు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆర్టీసీ అధికారులు పిలిచి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా బస్సులు తక్షణమే వెయ్యాలని అధికారులను ఆదేశించారు.పలువురు అధికారులు పనితీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. అధికారులు పనితీరు మార్చుకొని ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పానెం హనుమిరెడ్డి పాల్గొని ప్రత్యేకంగా పర్యవేక్షించారు.జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ, చీరాల ఆర్డీవో జి.సూర్యనారాయణరెడ్డి, వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని ఆదరించండి

### 9 డివిజన్‌లో పర్యటించిన నగర అధ్యక్షురాలు నాగలక్ష్మీ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షురాలు నాగలక్ష్మి డివిజన్ల పర్యటన మొదలు పెట్టారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా చేపట్టిన పర్యటనలో భాగంగా బుధవారం ఒంగోలు నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో 9వ డివిజన్ పర్యటించారు. కాలనీలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటర్ సమస్యలు, డ్రైనేజ్ సమస్యలు, నిజమైన అర్హులకి దక్కని ఇళ్ల పట్టాలు, అలాగే పెన్షన్ సమస్యలు, ఇలా పలు సమస్యలుపై స్థానికులు తెలియజేశారు. ఈ సమస్యలన్నిటి పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ తరపున మీ సమస్యలను తీరుస్తామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో స్టేట్ మైనార్టీ జనరల్ సెక్రటరీ కరీం, బేగ్, సిటీ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దాసరి సతీష్ బాబు, మైనార్టీ సిటీ అధ్యక్షుడు అబ్దుల్ రావుప్, 9వ డివిజన్ అధ్యక్షుడు షేక్. సంధాని, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## అమ్మవారి ఆశీర్వాదాలు అందుకున్న ఆమంచి



కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని రావిపాడు గ్రామంలో శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చీరాల జనసేన పార్టీ ఇన్ ఛార్జ్ ఆమంచి స్వాములు హాజరై పోలేరమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానికులు ఆయనను సన్మానించారు. పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఆలయ నిర్వాహకులు రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లా నుంచే కాకుండా ఇతర ప్రాంతాలనుంచి కూడా ఎడ్ల జతలతో పోటీలలో పాల్గొనేందుకు యజమానులు హాజరయ్యారు. పోటీలలో విజయం సాధించే ఎడ్ల జతల యజమానులకు నగదు బహుమతులు అందజేస్తున్న ట్లుగా బండలాగుడు పోటీల కమిటీ నిర్వహకులు వెల్లడించారు.

## ఉప్పలపాడులో వసంత పంచమి వేడుకలు



కొండపి, మేజర్‌న్యూస్: మండలంలోని కె.ఉప్పలపాడులో అభయాంజనేయ స్వామి దేవాలయంలో వసంత పంచమి వేడుకలు అర్చకులు రాఘవేంద్ర శర్మ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. తల్లిదండ్రులు తమ బిడ్డలకు సరస్వతి దేవి కటాక్షం కలగాలని కోరుకున్నారు. సరస్వతి దేవి జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమం జరిపిన్నట్లు అర్చకులు తెలిపారు. అదే విదంగా మండలం లోని పలు ఆలయాల్లో వసంత పంచమి వేడుకలు జరిగాయి.

## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్



రాచర్ల, మేజర్‌న్యూస్: ఎస్పీ ఆదేశాల ప్రకారం రాచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్స్‌ని రాబోవు పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తనిఖీ చేసి, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే వారి మీద చట్టప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతుందని రాచర్ల ఎస్సై జి.కృష్ణపావని రౌడీషీటర్స్‌కి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇప్పటికైనా పద్ధతులను మార్చుకొని సమాజంలో మంచి నడవడికతో ఉండాలని తెలియజేశారు.

## తాళ్లూరి వివాహ వేడుకల్లో తెలుగు తమ్ముళు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దొడ్డిచింతల గ్రామానికి చెందిన తాళ్లూరి ప్రభుదాస్ కుమార్తె గ్రేసి వివాహ బుధవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ వేడుకల్లో దొడ్డి చింతల సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, తెలుగుదేశం నాయకులు నారాయణ కొదమల రవికుమార్, తకుమూరి రామయ్య, గాదే వెంకట్రామిరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని ఆశీర్వదించారు.

## ఉగ్రను గెలిపించాలి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం, పాపిరెడ్డిపల్లి గ్రామంలో కార్యకర్తలతో సమావేశమైన మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, మండల తెలుగుదేశం నాయకులు చీకటి వెంకటసుబ్బయ్య, గాయం రామిరెడ్డి, దేవిరెడ్డి రాజారామిరెడ్డి మాలపాటి తిరుపతిరెడ్డి గ్రామంలో కార్యకర్తలతో సమావేశమై రేపు రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో నందనవనం బూత్ ఇంచార్జ్ పెంచికల రామకృష్ణ, మురహరి శ్రీనివాసులు, తదితర తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# పేరుకే సచివాలయం... సచివాలయ సిబ్బంది శూన్యం



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన టంగుటూరులోని అంబేద్కర్ నగర్‌లో ఉన్న సచివాలయం 2 పేరుకు మాత్రమే సచివాలయం గాని అక్కడ విధులు నిర్వహించే సిబ్బంది మాత్రం శూన్యం. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థలను ఏర్పాటు చేసి వాటి ద్వారా అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందజేయాలన్న ఉద్దేశంతో నెలకొల్పిన సచివాలయ వ్యవస్థలో ని ఉద్యోగుల మీద పర్యవేక్షణ లేకపోవడంతో సచివాలయాలు ఎప్పుడు చూసినా సిబ్బంది లేక వెలవెలబోతున్నాయి అని ప్రజలు విమర్శిస్తున్నారు. సచివాలయం 2 లోసచివాలయం కార్యదర్శి, డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఫిషరీస్ అసిస్టెంట్, మహిళ పోలీస్, అగ్రికల్చర్ అసిస్టెంట్, సచివాలయ సర్వేయర్, సచివాలయ వీఆర్వో, సచివాలయఏ ఎన్ మ్ సిబ్బంది ఉన్నారు. ఈ సచివాలయంలో పనిచేస్తున్న సచివాలయ కార్యదర్శి కళ్యాణ్ మెడికల్ లీవ్ లో ఉండగా ప్రస్తుత ఇన్చార్జిగా సచివాలయం1 కార్యదర్శి నర్రా జగదీష్ బాబు కొనసాగుతున్నారు. ఈ సచివాలయం పరిధిలోఅంబేద్కర్ నగర్,అరుంధతి నగర్, బుడబుక్కల కాలనీకి చెందిన 3వేలు మందిపైగా లబ్ధిదారులు ఉన్నారు. ఈ సచివాలయంలో పనిచేసే సచివాలయ సిబ్బంది ఎక్కువమంది విధులకుహాజరు కాకుండా నెల, నెల జీతాలు తీసుకుంటున్నారని సచివాలయ ప్రజలు ఆరోపిస్తున్నారు. సచివాలయంలో విధులు నిర్వహించాల్సిన అగ్రికల్చర్ అసిస్టెంట్ ఏ రోజు సచివాలయానికి రాకుండా పంచాయతీదగ్గర ఉన్న ఆఫీసులో కూర్చుంటారని ఆరోపణలు వస్తున్నాయి. అలాగే ఏఎన్ఎం, వీఆర్వో అప్పుడప్పుడు చుట్టపు చూపుగా వచ్చి వారు వెళ్ళిపోతారని ఆరోపణలు ఉన్నాయి. సర్వేయర్ సచివాలయం వచ్చి క్యాంపులకు వెళుతూ ఉంటారు. బుధవారం సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్ తప్ప మిగతా సిబ్బంది విధులకు హాజరు కాలేదు. సచివాలయంను పర్యవేక్షించవలసిన ఇన్చార్జి కార్యదర్శి గాని, ఎంపీడీవో కానీ సచివాలయమును ఇలాగే వదలవేస్తే సచివాలయ వ్యవస్థకే చెడ్డ పేరు వస్తుందని గ్రామ ప్రజల అభిప్రాయపడుతున్నారు. మండలంలోని అన్ని సచివాల వ్యవస్థలో సిబ్బంది తీరు ఇలాగే ఉంటుందనిమండల ప్రజల అభిప్రాయం. ఇప్పుడైనా మండల, జిల్లాస్థాయి అధికారులు మండలంలోని సచివాలయాల సిబ్బంది పనితీరుపై పర్యవేక్షించాలని మండల ప్రజల అభిప్రాయం.

## పొగాకు పంటపై శిక్షణ



కొండపి, మేజర్‌న్యూస్: పొగాకు పంటపై రైతులకు శిక్షణ కార్యక్రమం మండలంలోని పెట్లూరులో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండేపి పొగాకు వేలం నిర్వహణ అధికారి సునీల్ కుమార్ పొగాకు రైతులకు పంట పై శిక్షణ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ ఉత్తమ యాజమాన్య పద్ధతులు, ఆకు రేలుచుట, క్యూరింగ్, గ్రేడింగ్ తదుపరి తీసుకోవలసిన జాగ్రత్తల పై కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పొగాకులో అన్య పదార్థములు లేకుండా చూసుకోవాలన్నారు. ఆకు రాల్చేటప్పుడు మొక్క క్రింది భాగంలోని ఆకులో గడ్డి, కలుపు మొక్కలు కలవకుండా జాగ్రత్తలు, ఆకు అల్లే ప్రాంతము, షెడ్లను పరిశుభ్రంగా ఉంచుకొనుట, గ్రేడు చేసిన పొగాకు బేళ్ల కట్టునప్పుడు ఇరువైపులా ఎట్టి పరిస్థితుల్లోనూ కాగితాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. పొగమల్లె " సమూలముగా నిర్మూలించడానికి చేపట్టాల్సిన చర్యలు వివరించారు. పంట నియంత్రణ పాటించాలని కోరారు. అధిక విస్తీర్ణంలో పంట సాగు చేయడం వల్ల అనేక ఇబ్బందులు తలెతుతా యాన్నారు. పొగాకుతో పాటు వివిధ రకాల ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవడం ద్వారా నేలకు, రైతుకు మేలు జరుగుతుందన్నారు. క్రిమిసంహారక మందులు వాడకాన్ని వీలైనంతగా తగ్గించుకొని సమగ్ర సస్యరక్షణ చర్యలు చెప్పటాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎస్‌జిఓ సాయి కుమార్, మోతిలాల్ కొండలు, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్రమిస్తే కఠిన చర్యలు: సీఐ జె.రామకోటయ్య



కంభం, మేజర్‌న్యూస్: మండలంలో ట్రాఫిక్ సమస్యలు ఎక్కువగా వున్నాయి అని గమనించిన సిఐ రామకోటయ్య కంభంలో సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంటనే కంభం లోని కందులపురం కూడలి అలాగే చౌక్ సెంటర్, ఆర్‌టీసి బస్టాండ్ అలాగే వై జంక్షన్ కూడలి, అలాగే ఎక్కడెక్కడ సమస్యలు వున్నాయో కంభం టౌన్ మొత్తం తిరిగి ప్రత్యక్షంగా చూసి తన సిబ్బందిని ఇంకా ఏ సమస్యలు వున్నాయో అడిగి తెలుసుకున్నారు. గతంలో ఇదే కంభం టౌన్‌లో రెండు సంవత్సరాలకు పైగా సబ్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహించి ఈ మండలంలోని ప్రతి అణువు అణువు తెలుసు కాబట్టి ఎటువంటి సమస్యలు రానివ్వనని సిఐ రామకోటయ్య అన్నారు. గతంలో ఒక మండలంతో నిర్వహించి ఇప్పుడు సిఐగా పదోన్నతి పొంది ఈ స్టేషన్‌కు వచ్చిన తర్వాత మూడు మండలాలు నా చేతికిందకి రావడంతో మరింత బాధ్యతలు పెరిగాయని సిఐ జె.రామకోటయ్య అన్నారు. గతంలో ఇదే మండలంలో సబ్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నప్పుడు నేరగాళ్ల గుండెల్లో సింహస్వప్నంలా నిలిచారని కంభం ప్రజలు అనుకుంటున్నారూ. అలాగే గతంలో కంభంలో సబ్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహించి మండల ప్రజలలో ఎంతో గొప్పగా మన్ననలు పొందారు. ఆయన కంభంలో విధులు నిర్వహించే రోజులలో కంభం ప్రజలు ఎంతో ప్రశాంతంగా ఉన్నారని అలాగే ఎటువంటి గొడవలు జరగకుండా ఎలాంటి చిన్నపాటి నేరాలు జరగకుండా రామకోటయ్య తమ విధులు ఎంతో హుందాగ నిర్వహించే వారని కంభం ప్రజలు అనుకుంటున్నారు గతంలో ఎస్సైగా ఉన్నప్పుడు కంభంలోని రౌడీషీటర్లకు స్టేషన్ కు పిలిపించి వారిని సత్ప్రవర్తన కలిగి మంచిగా జీవించాలని కౌన్సిలింగ్ ఇచ్చి ఎంతోమందిని మంచి మనుషులుగా మార్చారని కంభం ప్రజలు అనుకుంటున్నారు.

## అశోక్ బాబు నేల విడిచి సాము చేయకూడదు: తూనుగుంట్ల



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీకి అంకితభావంతో పనిచేస్తూ,జిల్లా తెలుగు యువత అధ్యక్షుడిగా,రెండు మార్లు శాసనసభ్యునిగా,రాష్ట్ర మంత్రిగా పనిచేసిన వ్యక్తి ఆనందబాబు.ప్రస్తుత తెలుగు దేశం పార్టీ ప్యోలీట్ బ్యూరో సభ్యులైన నక్కా ఆనంద బాబును అనుచిత వ్యాఖ్యలతో విమర్శించే స్థాయి నీది కాదు అశోక్ బాబు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఖండించారు. బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి పార్టీ నాయకులతో కలసి విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ వేమూరు నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త సోమవారం ఒక యూట్యూబ్ ఛానల్ కు ఇంటర్వ్యూ ఇస్తూ మాజీ మంత్రి ఆనందబాబును విమర్శించిన నేపథ్యంలో సాయిబాబా మాట్లాడుతూ ఆనందబాబు గుంటూరులో ఉంటారని,పెత్తందారీ భావజాలమని,పేద ప్రజలు అంటే గిట్టదని అనటం మీకు విజ్ఞత కాదన్నారు.నిన్నగాక మొన్న నియోజకవర్గానికి వచ్చిన మీరు ఆనందబాబును గురించి అవపోషణ పట్టారా ఏంటి అని సాయిబాబా ఎద్దేవ చేశారు. ఆనందబాబు చరిత్ర ఏంటో మీకు తెలుసా,నియోజకవర్గ ప్రజలను అంటరాని వారిగా చూస్తున్నారు.అని అనటం మీరు ఎక్కడ చూశారు.జగన్ ప్రభుత్వంలో దళితులకు జరిగే అన్యాయాలు అశోక బాబుకు గుర్తు లేదా, డాక్టర్ సుధాకర్,శిరోముండ నం వరప్రసాద్,డ్రైవర్ సుబ్రహ్మణ్యం, కోడి కత్తి శీను సంగతులు తెలుసుకొని మాట్లాడితే బాగుండేదేమో అశోక్ అన్న.తెలు గుదేశం,జనసేన పార్టీలు తాకట్టు పార్టీలని మీరంటున్నారే, జగన్మోహన్ రెడ్డి మోడీకి తాకట్టు పెట్టలేదా అని విమర్శించారు.మీ యొక్క క్యారెక్టర్ పల్నాడు ఏరియాలోని,పిడుగురాళ్ల, జానపాడు ప్రాంత ప్రజలకు బాగా తెలుసనని అన్నారు. ప్రకాశం జిల్లా కొండేపి నియోజకవర్గంలో మా ఇంటికి రావద్దని మిట్టపాలెం గ్రామంలో పోస్టర్ లు అంటించిన చరిత్ర మీరు మర్చిపోయారా? ముందు వేమూరు నియోజకవర్గంలో కనీసం నీకు తిరిగి పనిచేసే కార్యకర్తలను వెతుక్కో,నాగార్జున వర్గం నుండి నిన్ను నీవు కాపాడుకో, ఆనందబాబుని గురించి తర్వాత మాట్లాడుకుందామనీ సాయిబాబా హితవు పలికారు.

## ఎస్సీ కాలనీలో టీడీపీ చీరలు పంపిణీ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కని గిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పెద్ద గొల్లపల్లి గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీ మహిళలకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పోతులూరి వీరచారి అధ్యక్షతన చీరలు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ కార్యదర్శి చీకటి వెంకటసుబ్బయ్య, గొల్లపల్లి బూత్ ఇంచార్జ్ పగడాల శ్రీరా ములు రెడ్డి, వెన్న అనంతరెడ్డి, పగడాల విజయ భాస్కర్ రెడ్డి, సానికొ మ్ము వెలుగొండ రెడ్డి పగడాల వనజ, జి.రామ య్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలు



కర్లపాలెం, మేజర్ న్యూస్.కర్లపాలెం మండలం ఎట్రావారిపాలెం గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి భర్త గ్రామ వైసిపి పార్టీ కన్వీనర్ చీరాల శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు.సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి, ఎట్రా హరిప్రసాద్ రెడ్డి,శవనం శివరామకృష్ణ ,పులుగు బ్రహ్మారెడ్డి, అట్ల శివశంకర్ రెడ్డి, అక్కల లీలా వెంకట కృష్ణారెడ్డి, కుంచాల చిరంజీవి రెడ్డి,అక్కల స్వామి రెడ్డి ,బాల సుధీరబాబు రెడ్డి,బాల శ్రీనివాస రెడ్డి, కుంచాల లీలా శ్రీనివాసరెడ్డి,వేణు రెడ్డి, వారి కోటిరెడ్డి, బ్రహ్మారెడ్డి తదితరులు సమక్షంలో శ్రీనివాసరెడ్డి కేక్ కట్ చేయగా గ్రామస్తులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2 ప్రారంభం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో పాతాళ నాగేశ్వర స్వామి గుడి రోడ్ సమీపంలో బాల సరస్వతి ఎంపీపీ స్కూల్ లోజగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్ బి2 కార్యక్రమంను ప్రారంభించిన చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, వైస్ చైర్మన్ ఆర్‌డి రామకృష్ణ, ఖాతా దీపిక, కమీషనర్ వి.శ్రీనివాసరావు 13వ వార్డ్ కౌన్సిలర్ మానం బాలిరెడ్డి, 12వవార్డ్ కౌన్సిలర్ పెద్ద వలి,



కో ఆప్షన్ సభ్యులు మస్తాన్, స్థానిక వైఎస్‌ఆర్సిపి నాయకులు బండారు నిర్మలా దేవి, బ్యాటరీ కోటి రెడ్డి  పాలకవీటి చెన్నయ్య, ఏఈ శంకర్ నాయక్, శానిటరీ ఇన్స్పెక్టర్ టపావలి, డాక్టర్ షరీఫ్, డాక్టర్ భార్గవ, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎం సిబ్బంది, ఆశా వర్కర్లు, వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో వసంత పంచమి, అక్షరాభ్యాసం, మహా సరస్వతి దేవి పూజ ఘనంగా నిర్వహించడం జరిగింది. వసంత పంచమి సందర్భంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యం పురోహితుని పిలిపించి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పురోహితుడు సరస్వతి దేవికి పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం విద్యార్థుల చేత అక్షరాభ్యాసం చేయించాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల



ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాసరెడ్డి కూడా పిల్లల చేత అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాసరెడ్డి, సిహెచ్ ప్రవీణ్ కుమార్, కే.మమత వై వెంకట్ లక్ష్మి  పర్వీన్ జాకీర, హేమలత. మా బున్ని, అంజలి, రేఖ, మంజు, శిరీష, అంజలి, విద్యార్థులు విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మన్నేపల్లివారి శుభకార్యంలో కరణం బలరాం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి విశ్రాంత విఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ మన్నేపల్లి బ్రహ్మయ్య కుమారుడు వివాహ వేడుకకు హాజరయ్యారు. స్థానిక కొత్తపేట రావి సుబ్బారాయుడు-జయలక్ష్మి గార్ల కళ్యాణ మండపంలో బుధవారం మన్నేపల్లి బ్రహ్మయ్య కుమారుడు తేజతో శ్రీనవ్య వివాహం బుధవారం జరుగగాకరణం బలరాం ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కరణం బలరాం



నూతన వధూవరులను అంక్షింతలు వేసి ఆశీర్వదించి, తన అమూల్యమైన ఆశీర్వచనాలు అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబు, ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వార్డు ఇంచార్జిలు, బ్రహ్మయ్య కుటుంబ సభ్యులున్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్థానిక మున్సిపల్ కార్యాలయం దగ్గర మున్సిపల్ వర్కర్స్ అండ్ ఫెడరేషన్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. మున్సిపల్ కార్మికుల సమ్మె 2023 డిసెంబర్ 26వ తేదీ నుండి 2024 జనవరి 9వ తేదీ వరకు 16 రోజులు సమ్మె చేయడం జరిగింది. ఈ సమ్మె సందర్భంగా గ్రూప్ ఆఫ్ మినిస్టర్లు రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులతో జరిగిన డిమాండ్స్ జీవోలను లీజ్ చేయలేదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.ఆవులయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మునిసిపల్ కార్మికుల సమ్మె పోరాటాన్ని వాయిదా వేసి  నెల రోజులు అవుతున్న కార్మిక సంఘాలతో కుదుర్చుకున్న సమ్మె ఒప్పందం డిమాండ్స్‌కు కాలయాపన చేయడం సరైంది కాదని అన్నారు. పెంచిన వేతనానికి, రిటైర్మెంట్ బెనిఫిట్, కార్మికుడు చనిపోతే ఎక్స్ప్రెస్,  మట్టి ఖర్చులు, జీవోలు రిలీజ్ చేయాలని అన్నారు. చర్చల సందర్భంగా ఏ విధమైన షరతులు లేకుండా  సమ్మె కాలం వేతనం చెల్లిస్తామని ఒప్పుకున్న ప్రభుత్వం ఇప్పుడు అందుకు భిన్నంగా 17 రోజులకు సమానంగా సెలవులదినంలో పనిచేయాలని  నిబంధన విధించడం ఏ మాత్రం సమర్థనీయం కాదని , వెంటనే షరతులను ఉపసంహరించి సమ్మెకాల వేతనం కార్మికుల కొందరికి చెల్లించాలని  ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్స్‌తో కూడుకున్న వినతి పత్రాన్ని  స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారి ఈ.సామ్యేల్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జి.నాగయ్య, ఎం.మురళి, కే.బాలయ్య పి.రవికుమార్, రవణమ్మ, డి.వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.





## వైభోగంగా ధ్వజస్తంభం, బొడ్రాయి వేడుకలు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంత నూతలపాడులో బుధవారం బోడ్డు రాయి ధ్వజస్తంభం, కలిశ ప్రతిష్ట వేడుకలు వేలాదిమంది భక్తులు మధ్య వైభోగంగా జరిగాయి. సంతనూతలపాడులోని చెన్నకేశవ స్వామి ఆలయ ఆవరణలో గల ప్రసన్నాంజనేయ స్వామి ఆలయము ముందు ధ్వజస్తంభాన్ని కలశాన్ని స్థానిక బ్రహ్మంగారి గుడి ఆవరణలో బొడ్డు రాయిని వేద పండితులు దివి. వెంకట శేషయ్య, కె.పిచ్చయ్య శాస్త్రిలు ఆధ్వర్యంలో వైభోగంగా ప్రతిష్ట వేడుకలు నిర్వహించారు. ఎండోమెంట్, దాతలు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగినవి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున మాజీ మంత్రి ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే నెల్లూరు ఒంగోలు పార్లమెంటు కోఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తదితరులు విచ్చేశారు. మొదట వీరు ప్రతిష్ట వేడుకలకు రాగానే మండల వైసీపీ కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమ అభివృద్ధి ప్రతినిధులు వేమా మల్లేశ్వరరావు, చెరుకూరి వెంకట సుబ్బారావు, తదితరులు పర్యవేక్షించారు. అనంతరం వేలాదిమంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుడంగుంట విజయ, జడ్పిటిసి దుంపా. రమణమ్మ, స్థానిక సర్పంచి దర్శ నాగమని, సొసైటీ చైర్మన్ దుంపా ఎల్లముందారెడ్డి తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. కాగా బొడ్డురాయి, ధ్వజస్తంభం వద్ద మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి బి.ఎన్. విజయ్ కుమార్, జడ్పీ మాజీ చైర్మన్ నూకసాని బాలాజీ, రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఏ.స్వాములు, మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మాజీ జడ్పిటిసి తన్నీరు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఉయ్యాలవాడ వర్ధంతి సభకు మాగుంటకు ఆహ్వానం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఉయ్యాలవాడ నరసింహారెడ్డి భారత జాతి కోసం అమరత్వం చెందిన రోజు ఈనెల 22న డిజిఆర్ ఆసుపత్రి ఎదురుగా ఉన్న శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమం నరవ రోడ్ నందు కనివిని ఎరుగని రీతిలో వర్ధంతిని ఏర్పాటు చేస్తున్నామని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్



బియస్ నారాయణరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డిని ముఖ్య అతిథులుగా పాల్గొనాలని ఆహ్వాన పత్రిక ఎంపీకి అందజేశారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి భారతజాతి కోసం అమరత్వం చెందిన రోజు జరిగే కార్యక్రమంలో పాల్గొంటానన్నారని ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కమిటీ సభ్యులు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘసేవకులు వెల్లుపల్లె సర్పంచ్ యేరువ రాజశేఖర్ రెడ్డి, యేరువ లింగారెడ్డి, యేరువ సాయి ప్రకాష్ రెడ్డి, దొడ్డి భూపాల్ రెడ్డి తెలిపారు.

## బ్యాంకర్లు కౌలు రైతుల రుణాలు మంజూరుకు చొరవ చూపాలి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పంటలు సాగు చేయుచున్న కౌలు రైతులకు, ఋణాలు మంజూరు విషయంలో బ్యాంకర్లు చొరవ చూపాలని, వారి సాగు ఖర్చులను



అధిగమించడానికి ఆర్థిక తోడ్పాటు అందించాలని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. తూర్పు గంగవరంలోని ఆంధ్రప్రగతి గ్రామీ బ్యాంకును సందర్శించి, బ్రాంచి మేనేజర్ మహేష్‌తో కౌలు రైతులకు రుణ సదుపాయం కల్పించాలని, అదేవిధంగా మండలంలోని బొద్దుకూరపాడు ఏపి.జి.బి, తూర్పుగంగవరం యూనియన్ బ్యాంక్, తాళ్ళూరు కెనరా బ్యాంకు మేనేజర్లును కోరారు. కార్యక్రమంలో వి.ఎ.వెంకట సుమ, గంగమ్మ, కౌలు రైతు గ్రూపు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో ముత్తిరెడ్డి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మరప గుంట్ల పంచాయతీ తెలుగు దేశం పార్టీ స్సీ నాయకుడు కుమ్మరికుంట వెంగటయ్య కుమార్తె మేరీ వివాహ



కార్యక్రమంలో పాల్గొని వధువును ఆశీర్వదిం చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, కనిగిరి బార్ అసోసియేషన్ సెక్రటరీ, టీడీపీ నాయకులు యరజాల బాల నారాయణ, కుమ్మరి కుంట ఆరోను, బద్దిపూడి ఏబు, కుమ్మరికుంట సాల్మాన్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించండి - ప్రాణాలు కాపాడుకోండి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తాళ్లూరులో స్థానిక ఎస్ఐ వైవి రమణయ్య వాహన తనిఖీలు చేసి సరైన ధృవపత్రాలు లేని వాహనా దారులకు ఈ-చలాన వ్రాశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలి అని అన్నారు. ఏదైనా అనుకోని ప్రమాదం జరగినప్పుడు హెల్మెట్ ప్రాణాలు



కాపాడుతుంది అని వాహన దారులకు తెలిపారు. సిబ్బంది మాల కొండయ్య, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: మండల పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని ఈపూరుపాలెం ఎస్సై యంవి శివకుమార్ అన్నారు. మండలంలోని తోటవారిపాలెం, పిట్టువారిపాలెం గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను ఎస్సై



శివకుమార్ సిబ్బందితో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, పూర్తి వివరాలను సేకరిస్తున్నామని అన్నారు.

## చైతన్య-సంపూర్ణలకు తిరుపతిరావు శుభాకాంక్షలు

చీరాల, మేజర్ న్యూస్: నవతరం పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు అయిన బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి అయిన నలమాల తిరుపతిరావు నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని బుర్రవారిపాలెం గ్రామంలో నూతలపాటి ఆనందరావు(లేటు) మరియమ్మల రెండో కుమారుడు అయిన చైతన్య వివాహం సంపూర్ణతో బుధవారం జరుగుతుండగా తిరుపతి రావు ముఖ్య అతిథిగా హాజరయ్యాడు. ఈ సందర్భంగా తిరుపతిరావు చైతన్య-సంపూర్ణలకు అంక్షింతలు



వేసి, ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపతోటి సుబ్బారావు తదితర నవతరం పార్టీ నాయకులు, మరియమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

## - సీఐ శివరామకృష్ణ రెడ్డి

పంగులూరు, మేజర్ న్యూస్: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రా యుధమని, ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అద్దంకి రూరల్ సీఐ శివరామకృష్ణారెడ్డి కోరారు. మండలంలోని భగవాన్ రాజుపాలెం, బయట మంజులూరు, రామకూరు, కొండ మంజులూరు, కోటపాడు, గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను రేణింగవరం ఎస్సై కేకే తిరుపతిరావు తో కలిసి ఆయన బుధవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో తప్పనిసరిగా ర్యాంప్ లు, మంచినీరు, విద్యుత్తు, ఫ్యాన్లు, మొదలైన సౌకర్యాలు ఉండాలని, తలుపులు, కిటికీలు లేని చోట వెంటనే వాటిని ఏర్పాటు చేయాలని సిఐ కోరారు. ఈ సందర్భంగా ప్రజలతో ఆయన మాట్లాడుతూ, ఓటు హక్కు అనేది ప్రజలకు ఆయుధం లాంటిదని, ఓటు ద్వారా మంచి నాయకుడిని ఎన్నుకుంటే ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. డబ్బుకు మద్యానికి మరి ఏ ఇతర ప్రలోభాలకు లొంగి అవినీతిపరులకు ఓటు వేస్తే ఐదేళ్లపాటు మనల్ని మనం అమ్ముకున్నట్లేనని, అవినీతి అక్రమాలు పెరిగిపోయి ప్రజలు ఇబ్బంది పడక తప్పదు అన్నారు. ఎన్నికల సమయాల్లో ఎలాంటి అక్రమాలకు పాల్పడకుండా శాంతియుతంగా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిగే విధంగా ప్రజలంతా సహకరించాలని సిఐ శివరామ కృష్ణారెడ్డి కోరారు. ఎస్సై తిరుపతిరావు మాట్లాడుతూ, ప్రజలు శాంతియుతంగా ఉండాలని ఎన్నికల్లో గొడవలకు ఘర్షణలకు పోకుండా ప్రజాస్వామ్య యుతంగా ఎవరి ఓటు వారు స్వేచ్ఛగా వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.





## కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ ప్లస్ కళాశాలలో వసంతపంచమి వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: వసంత పంచమి సందర్భంగా బుధవారం మండలంలోని కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లాపరిషత్ ప్లస్ కళాశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా సరస్వతిదేవి పటాన్ని ప్రతిష్టించి అలంకరించి పుస్తకాలను స్టడీమెటీరియల్ ఉంచి పండ్లుపూలు సమర్పించి అనంతరం అధ్యాపక సిబ్బంది, విద్యార్థులచే అర్చకులు సరస్వతిదేవి కుంకుమార్చన అష్టోత్తర శతనామావళి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. వసంతపంచమి సందర్భంగా విద్యార్థులకు సరస్వతిదేవి ఆశీస్సులు అందజేసి మంచిఫలితాలు సాధించి ఉన్నత విద్యారంగంలో రాణించాలని విద్యార్థులను ఆశీర్వదించారు. అనంతరం విద్యార్థులకు ప్రసాదాలు అందజేశారు. వసంతపంచమి సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులకు సరస్వతిదేవి దీవెనలు అందించి కళాశాలకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు తిరపతయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా జడ్‌పి హైస్కూల్ 6వ వార్షికోత్సవ వేడుకలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని అక్కాయ పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం 6వ వార్సికోత్సవం, పదవ తరగతి వారికి వీడ్కోలు అత్యంత ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు భవనం బద్రిరెడ్డి అధ్యక్షత వహించారు. విశిష్ట అతిథిగా ఉప విద్యాశాఖ అధికారి, చీరాల డివిజన్ ఆర్.శ్రీనివాసులు, ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు జె.వెంకట సుబ్బయ్య ఐ.పురుషోత్తం, విశ్రాంత మండల విద్యా శాఖ అధికారి ఏకాంబరేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే మంచి విలువలు సంస్కారం తో కూడిన విద్య, ప్రయోగాత్మక ఉన్నదని, ఇంకా విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో రు.15వేలు అమ్మ ఒడి, జగనన్న విద్యా కానుక పేరుతో ఆ సంవత్సరాని అన్ని రకాల పాఠ్య పుస్తకాలు, వ్రాత పుస్తకాలు, బ్యాగ్‌లు, నిఘంటువులు, లైబ్రరీ పుస్తకాలు, ప్రతి తరగతిలో టి.విలు, 8, 9 తరగతుల వారికి ట్యాబ్‌లు, నాణ్యమైన మద్యాహ్న బోజనం, వారంలో ఐదు రోజులు గ్రుడ్లు, మూడు రోజులు చిక్కీలు, మూడు రోజులు రాగి జావ, నాడు-నేడు పేరుతో పాఠశాలలో సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకొని మంచి గాలి వెలుతురు ఉండేల తరగతి గదులు మంచిగా టాయిలెట్లు, త్రాగునీటి సౌకర్యం మొదలగు సదుపాయాలు విద్యార్థులకు అందించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రధానోపాధ్యాయులు జి.శ్రీనివాసరావు కొత్తపేట, కె.వీరాంజనేయులు, విఠల్ నగర్, గ్రామ నాయకులు బుర్ల శివప్రసాద్, విద్యా కమిటి చైర్మన్లు సుబ్బా రావు, శివకృష్ణ క్యాచ్మెంట్ ఏరియా, ప్రధానోపాధ్యాయులు కట్టా సుబ్బారావు, పి.శామ్యూల్, పి.వెంకటేశ్వర్లు, కె.రత్నప్రభ, బి.సాంబశివరావు, రిటైర్డ్ పోస్టు మాష్టర్ దేవగిరి వీరారెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## సంగిశెట్టి చినముసలయ్య మృతి బాధాకరం

### - మాజీఎమ్మెల్యే కదిరి బాబురావు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల టిడిపి మాజీఅధ్యక్షుడు సంగిశెట్టి చినముసలయ్య అకాల మరణం బాధాకరమని కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు అన్నారు. సిఎస్ పురం పట్టణానికి చెందిన చినముసలయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంగా ఉంటూ మంగళవారం రాత్రి మృతిచెందారు. చిన ముసలయ్య మృతిచెందిన విషయం తెలిసిన కదిరి బాబురావు వారి కుటుంబసభ్యులతో ఫోన్లో మాట్లాడి పరామర్శించి సంతాపం తెలిపారు.ఈసందర్భంగా కదిరిబాబురావు మాట్లాడుతూ తాను రాజకీయంలో ప్రవేశించినప్పటి నుండి ప్రతిఎన్నికల్లో వెన్నంటి ఉండి ఆప్యాయంగా పలకరిస్తూ సలహాలు సూచనలు ఇచ్చేవారని అన్నారు. ఎంతో ఆప్యాయంగా పలకరించే వాడని మంచివ్యక్తిని కోల్పోయినట్లు తెలిపి కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని ఆయన పవిత్రఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.



## వెంకయ్య ఆశ్రమంలో వృద్ధులకు ఆమంచి దుప్పట్లు పంపిణీ

మార్టూరు, మేజర్‌న్యూస్: వెంకయ్య సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆశ్రమంలో వృద్ధ అనాథాశ్రమంలో మాజీ ఎమ్మెల్యే పర్చూరు వైకాపా సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్ బుధవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ మేరకు వైసీపీ నాయకుడు నాగరాజు పేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయాలనే దృక్పథంతో దీనికి శ్రీకారం చుట్టారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కాలేషా వలి, జడ్పీ వైస్ చైర్‌పర్సన్ చుండి సుజ్ఞానమ్మ, సన్నీ, సర్పంచ్ భూక్య సునీత భాయ్, రాజా నాయక్, ఉప సర్పంచ్ కాకోలు రామారావు, మండల అధ్యక్షులు శాంతి భాయ్, సులేమాన్, బాపట్ల జిల్లా వక్ఫ్ బోర్డు కార్యదర్శి గడ్డం మస్తాన్వలి, వైయస్సార్సీపి నాయకులు పాల్గొన్నారు.



## సందట్లో సడేమియా

### - జేబు దొంగలు చేతి వాటం

దర్శి, మేజర్‌న్యూస్: దర్శిలో నియోజకవర్గం వైకాపా కార్యాలయం ప్రారంభోత్సవం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఒంగోలు ఎమెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి, జిల్లా కో ఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, నియోజకవర్గం ఇంచార్జ్ శివ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని కార్యకర్తలు భారీగా హాజరు అయ్యారు. సంధిట్లో సడేమియా అనే చందంగా జేబు దొంగలు తమ చేతి వాటం ప్రదర్శించారు. దర్శి పట్టణ వైకాపా అధ్యక్షులు కట్టే కోట హరీష్ జేబులో ఉన్నా లక్ష రూపాయలు దొంగిలించారు. మరికొందరివి సెల్ ఫోన్ పోయాయి.

## రైతు విభాగ అధ్యక్షులు చెల్లెలు మృతికి టిడిపి సంతాపం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మండల తెలుగుదేశం పార్టీ రైతు విభాగం అధ్యక్షులు మీనిగ కాశయ్య చెల్లెలు ఆరోగ్యం బాగా లేక ఇవాళ ఉదయం చనిపోయారు. విషయం తెలుసుకున్న మండల టీడీపీ నాయకులు వారి స్వగ్రామం రాళ్లపల్లి వెళ్లి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు కర్ణాటి భాస్కర్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షలు మోటాటి సుబ్బారెడ్డి, టీడీపీ నాయకులు బత్తుల తిరుపతి రెడ్డి, పంచాయతీ మాజీ సర్పంచ్ తగరం రాజారత్నం, మెడిబోయిన గురవయ్య, కేలం చంద్ర శేఖర్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సాయి విహాస్ బర్త్‌డేకి బియ్యం దానం

చీరాల, మేజర్ న్యూస్: వాకర్స్ అసోసియేషన్ సభ్యుడు అయిన తులాబంధు వెంకట సురేష్ మనుమడు అయిన సాయి విహాస్ పుట్టిన రోజును పేదలకు అన్నదానం నిమిత్తం బియ్యం బస్తాలను దానం చేశారు. స్థానిక ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం రామస్థంభంకు 1బస్తా మరియు చైతన్య మనో వికాస పునరావాస కేంద్రానికి 1బస్తా బియ్యంను తులాబంధు వెంకట సురేష్ ఆర్థిక సాయంతో సమకూర్చి వాకర్స్ అసోసియేషన్ సభ్యుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పుట్టిన రోజు వేడుక జరుపుకుంటున్న సాయి విహాస్ కు వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో పాటు రామస్థంభం, చైతన్య మనో వికాస పునరా వాస కేంద్రం ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపి, అభినందించారు. ఈ కార్యక్రమంలో అమరా వీరాంజనేయులు, గుర్రం బధిరీనాథ్, దేగల తిరుపతిరావు, గొడవర్తి సుధాకర్ రావు, చింతా రమేష్, వంగర పూర్ణచంద్రరావు, వెంకట శ్రీనివాస్, సుభాషిణి, చలపతి, జీవై ప్రసాద్, షేక్ దరియా సాహెబ్, వెంకట స్వామి, రవిచంద్ర, బధిరి, స్వామి, బాలాజి తదితర వాకింగ్ అసోసియేషన్ సభ్యులు, రామస్థంభం, చైతన్య మనోవికాస పునరావాస కేంద్రం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉద్యోగుల నిరసన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తమ డిమాండ్ల సాధనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ కమిటీ పిలుపుమేరకు బుధవారం మండల కేంద్రమైన సిఎస్ పురం ప్రభుత్వ కార్యాలయాల వద్ద స్థానిక ఉద్యోగులు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పిఆర్‌సిలోని మధ్యంతర భృతి చెల్లించాలని కొత్త డిఏలు విడుదల చేయాలని ఒపియస్ అమలు చేయాలని ప్రావిడెంట్ ఫండ్ ఇతర ఋణాలు మంజూరు చేయాలని అన్ని కార్పొరేట్ వైద్యశాలల్లో ఉద్యోగ ఆరోగ్య పథకం కార్డులద్వారా నగదు రహిత వైద్యం అందించాలని ఉద్యోగులకు ఇంటిస్థలాలు మంజూరు చేయాలని ఉపాధ్యాయుల అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు ప్రభుత్వం వెంటనే తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జెఏసి నాయకులు సుందరరామయ్య, రాంప్రసాద్, సుధీర్ మస్తాన్, మహేష్, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.



## జగనన్న ఆరోగ్య సురక్ష పేస్-2 వైద్య శిబిరం ప్రారంభం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: బుధవారం గిద్దలూరు నగర పంచాయతీ కొంగలవీడు సచివాలయ పరిధిలోని బాలసరస్వతి పాఠశాల ఆవరణలోజగనన్న అరోగ్య సురక్ష ఫేస్ టూ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గిద్దలూరు నగర పంచాయతీ పాముల వెంకటసుబ్బయ్య హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి తదుపరి ప్రసం గిస్తూ ప్రతి గడపలో ఆరోగ్యం ఆనందం జగనన్న ఆరోగ్య సురక్షతోనే సాధ్యమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి భారత దేశంలో ఎక్కడి లేనివిధంగా పేదల ఆరోగ్య పరిరక్షణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంకల్పించింది. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహిస్తూ శిబిరాల్లో ప్రజలకు ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా పూర్తిగా ఉచిత వైద్య సేవలు అందించి వైద్యులు సూచించిన మందులను ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కోటగడ్డ పట్టణ ప్రాథమిక అరోగ్య, నంద్యాల రోడ్డు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు షరీఫ్, డాక్టర్ భార్గవ్ రెడ్డి, వార్డు కౌన్సిలర్స్ కో ఆప్షన్ సభ్యులు, షేక్ మస్తాన్ వలి, సచివాలయం సిబ్బంది వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.



## 16న గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి పట్టణంలోని సుందరయ్య భవనంలో బుధవారం సాయంత్రం సిఐటియు పట్టణ మండల కమిటీ సమావేశం జరిగింది. సమావేశాన్ని ఉద్దేశించి సిఐటియు పట్టణ కార్యదర్శి పీసీ




కేశవరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చే పది సంవత్సరాలైనా అభివృద్ధి ఊసే పట్టించుకోలేదని విమర్శించారు. నిరుద్యోగం పెరిగిపోయిందని, ధరలు పెరిగిపోయాయని, ప్రజా, కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసేలా కార్పొరేట్లకు పట్టం కట్టేలా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం మద్దతు తెలపటం దురదృష్టకరమన్నారు. మతతత్వాన్ని పెంచి పోషిస్తున్నారని విమర్శించారు. ఈనెల 16న చేపట్టే గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు ఖాదర్ వలీ, ప్రసాద్, లక్ష్మయ్య, నరేంద్ర, పిరావలి, సుకన్య, రమదేవి, వెంకట రెడ్డి, పిచ్చయ్య, బషీర, ప్రసన్న, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అక్షరాభ్యాసం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: వసంత పంచమి సందర్భంగా స్థానిక శ్రీసాయి పాఠశాల నందు అక్షరాభ్యాస కార్యక్రమం ప్రిన్సిపాల్ మౌనిక అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చదువుల తల్లి సరస్వతి దేవి చిత్రపటానికి పూజలు నిర్వహించి, తల్లిదం డ్రులు తమ పిల్లలకు అక్షరా భ్యాసం చేయించి సరస్వతి దేవి దీవెనలు పొందారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 2020 నుంచి మండలంలో మొదట సారిగా వసంత పంచమి అక్షరాభ్యాస కార్య క్రమాన్ని ప్రారంభించామని ఇప్పటికి కొన సాగించడం ఆనందంగా ఉందని తెలిపారు. తల్లి దీవెనలు ప్రతి బిడ్డ కు మెండుగా ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## శుభకార్యానికి హాజరై న గరికపాటి

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి పట్టణం లో జరిగిన శుభ కార్యానికి నియోజకవర్గం జనసేన నాయకులు గరికపాటి వెంకట్ హాజరు అయ్యారు. ఊరి బిండి మధు, ఆదిలక్ష్మి దంపతుల కుమారులు మహేష్, మదన్ ల పంచాల మహోత్సవం కార్యక్రమం నకు గరికపాటి హాజరు అయ్యి, అక్షింతలు వేసి అశ్వరాధించారు. ఈ కార్యక్రమం లో టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.



## 16న మండల సర్వసభ్య సమావేశం

కొమరోలు, మేజర్‌న్యూస్: ఈనెల 16న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కే నరసింహారావు బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కామూరి అమూల్య ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహిం చడం జరుగుతుందని, మండలం లోని అన్ని శాఖల అధికారులు వారికి సంబంధించిన పూర్తి సమగ్ర నివేదికలతో సమావేశానికి హాజరుకావాలని ఆయన తెలియజేశారు. ఎవరైనా అధికారులు అనుమతి లేకుండా గైర్హాజరైనచో వారిపై నిబంధనల మేరకు చర్యల కొరకు సిఫారసు చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. అందరూ అధికారులు తప్పక సంబంధిత సమాచారంతో హాజరు కావాలని, మండల ప్రాదేశిక సభ్యులు, పంచాయతీ సర్పంచులు, కోఆప్షన్ నెంబర్లు హాజరుకావాలని తెలియజేశారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక వైసీపి కార్యాలయంలో కనిగిరి వైసిపి ఇన్చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కనిగిరికి చెందిన లక్ష్మీదేవికి లక్ష రూపాయలు, సీఎస్ పురంకు చెందిన వేముల నరసయ్యకు 50 వేల రూపాయలు, కనిగిరికి చెందిన మూలే పాపి రెడ్డికిఒక లక్ష 80 వేల రూపాయలు, మూల నాగేశ్వరమ్మకు 90 వేలు ,సుబ్బులకు 55 వేలు, హనుమంతునిపాడుకు చెందిన వెంకమ్మకు 5 లక్షల రూపాయలు, వంగపాడుకు చెందిన రోహన్‌కు ఒక లక్ష 75 వేల రూపాయలు, పామూరుకు చెందిన వెంకట రామయ్యకు 45 వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ మాట్లాడుతూ సీఎం సహాయనిధి చెక్కులు పేద ప్రజలకు ఆర్థికంగా ఎంతో ఉపయోగకరమని అన్నారు. ప్రతి పేదవాడికి మంచి వైద్యం, విద్యను అందించాలన్నది జగనన్న సంకల్పం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, పీసీపల్లి ఎంపీపీ జఫాన్యా, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు చింతం శ్రీను, వైసిపి సీనియర్ నాయకులు మూలే మాలకొండారెడ్డి, సర్పంచ్ బాబు, కౌన్సిలర్ శ్రీరామ్ సతీష్, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, సిద్ధారెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అధిక జన మహాసభకు తరలి వెళ్లిన నాయకులు

దర్శి, మేజర్‌న్యూస్: గుంటూరులో జరుగుతున్న అధిక జన మహా సంకల్ప సభకు దర్శి దళిత ప్రజా సంఘాల నాయకులు తరలి వెళ్లారు.



గుంటూరులో అధిక జన మహాసంకల్ప సభకు దర్శి నియోజకవర్గం నుండి రాష్ట్ర దళిత సేన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ అగ్రకుల పేదల హక్కుల సారధి విజయపదం మాజీకలెక్టర్ రాష్ట్ర మాజీ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ధలాధిపతి విజయకుమార్ సారథ్యంలోజరుగుతున్న సభ కు తరలి వెళ్లారు. రాష్ట్ర దళితసేన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దర్శి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గర్నెపూడి ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో బయలు దేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత సేనదర్శి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాచపూడి మోషే, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ఉద్యోగులసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.బ్రహ్మయ్య, మహానాడు జిల్లా ఇంచార్జ్ గట్టుపల్లి ప్రసాద్, దళిత బహుజన రిసోర్ట్ సెంటర్ దర్శి నియోజకవర్గ కన్వీనర్ కావూరి నాగమణి, రాచపూడి సునీల్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అశోక్ రెడ్డి, ఎస్సై కోటయ్యకు వివాహ పత్రిక అందించిన స్వర్ణ గీత





పొదిలి మేజర్ న్యూస్ : గిద్దలూరు టీడీపీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మరియు పొదిలి ఎస్సై జీ. కొటయ్యను బుధవారం మాజీ సర్పంచ్ డా. స్వర్ణ గీత కలిసి ఈ నెల 18వ తేదీన తన ఏకైక కుమారుడు డా. ప్రితం కృష్ణ , డా. హేమ రాజశ్రీల వివాహ వేడుకలకు హాజరుకావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు.

## ఆటో- కారు ఢీ: ముగ్గురు మృతి

### మరో ఇరువురికి తీవ్ర గాయాలు

సంతమాగులూరు, మేజర్ న్యూస్ : మండలంలోని ఏల్చూరు గ్రామంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల వద్ద బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతిచెందగా మరో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి మొత్తం ఆటోలో 15 మంది ప్రయాణికులు ఉన్నట్లు 12 మంది కూడా గాయాలు అయినట్లు సీఐ నరసింహారావు ఎస్సై పి సురేష్



తెలిపారు108 వాహనం రావడం ఆలస్యం కావడంతో పోలీసులు తమ వాహనంలో బాధితులను నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు కారులో ప్రయాణిస్తున్న వారు పిడుగురాళ్ల నుండి తిరుపతి వెళ్లి వస్తున్న గా ఈ ప్రమాదం జరిగినట్లు ఎస్సై సురేష్ తెలిపారు మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది మృతుల వివరాలు ఆటో డ్రైవర్ అల్లా మరియు గుండుపల్లి వెంకాయమ్మ మరియు బొప్పిడి మౌలమ్మ మృతి చెందినట్లు నిర్ధారించడం అయినది ఆపద సమయంలో సిఐ నరసింహారావు ఎస్సై సురేష్ ఆపద్బాంధవుల బాధితులను ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకోవటంతో స్థానికులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు

## పాఠశాలకు రూ.15 లక్షలు మంజూరు చేయిస్తా

### - ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద పట్టపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు షేక్.సలీం బాషా ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కందుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ గ్రామంలో ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచి గ్రామస్తుల సహకారంతో ఉన్నత పాఠశాల



స్థాయికి చేరిందని ఆయన తెలిపారు.విద్యార్థులకు మంచి బోధన కల్పించి, పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు వచ్చేలా చేసి వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు మంచి ఉద్యోగ స్థాయిలో ఉన్నారని, మీరు కూడా మంచి స్థాయికి చేరుకోవాలని చెప్పారు. అసెంబ్లీ ఆవరణ, విద్యార్థులు భోజనాలు చేసే వసతిని కోసం15 లక్షలు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఎన్.జి.ఓ పవన్ కుమార్ పేద పిల్లలకు బట్టలు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఇ.ఓ ఏ.శ్రీనివాసులు,సర్పంచ్ ఆవల జయరామ్, సచివాలయ కన్వీనర్,మాజీ సర్పంచ్ ఆవల జయరామ్, సచివాలయ కన్వీనర్ ఆవల చినసోమయ్య, సచివాలయ కన్వీనర్ పుల్లా హరిబాబు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, కాపులు పాల్గొన్నారు.

## వైసిపిలో 15 కుటుంబాలు చేరిక

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణ పరిధిలోని దేవాంగ నగర్, టకారుపాలెంకు చెందిన 15 కుటుంబాలు టీడీపి వీడి వైసీపి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ సమక్షంలో బుధవారం చేరారు.ఈ సందర్భంగా దద్దాల నారాయణ మాట్లాడుతూ వైసీపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వచ్చే ఎన్నికల్లో గెలుపుకు నాంది అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో



ఇచ్చిన హామీలను 99 శాతం సీఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేసారని తెలిపారు. కనిగిరి కొండపై వైసీపి జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. వైసీపి బడుగు, బలహీన వర్గాలకు చెందిన పార్టీని ప్రతి పేదవాడి కోసం నిరంతరం తపించే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు.పార్టీలో చేరిన వారిలో ఎస్.కె కాసిం షాజహాన్, హుస్సేన్ పీరా, నానో, బుడ్డ, మస్తాన్, హజరత్ వలి, బాషా, ఇబ్రహీం, ఇస్మాయిల్, షబ్బీర్, రసూల్, నాగూర్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, ఎంపీపీ దంతులూరి, కౌన్సిలర్ శ్రీరామ్ సతీష్, వైసిపి నాయకులు బి.పిచ్చిరెడ్డి, మూలే గోపాల్ రెడ్డి, సర్పంచులు బ్రహ్మానంద రెడ్డి, బుల్లబ్బాయి, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, సిద్ధారెడ్డి, శ్రీహరి రెడ్డి, దాదిరెడ్డి మాలకొండ రెడ్డి, బీసీ నాయకులు చెంచులు, పండు, విలియం, పెన్నా ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

## రంగుతోటలో జన చైతన్య యాత్ర



ఒంగోలు, మేజర్‌న్యూస్ : 27వ డివిజన్ అధ్యక్షులు పసుపులేటి మురళి ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను తెలుసుకోవడంలో భాగంగా జనచైతన్య యాత్ర 86వ రోజు కేశవస్వామి పేటలో పర్యటించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు జనసేన నాయకులతో మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మేనిఫెస్టో మమ్మల్ని బాగా ప్రభావితం చేసిందన్నారు. బడుగు బలహీన వర్గాలను ఇప్పటి వరకు అందరూ ఓటు బ్యాంకు గానే చూశారని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఓటు బ్యాంకుగా కాకుండా వారిని కూడా రాజ్యాధికారంలో భాగస్వాములు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శులు ఆకుపాటి ఉష, గోవింద్ కోమలి, 28వ డివిజన్ అధ్యక్షులు కోట సుధీర్, 9వ డివిజన్ అధ్యక్షులు నరసింహారావు, 25వ డివిజన్ ఉపాధ్యక్షులు చెన్ను నరేష్, జనసేన నాయకులు అవినాష్ నాయుడు పర్చూరి, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

**మత్తుకు యువత బానిస కాకుండా అవగాహన కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అధికారులకు ఆదేశం**



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్, జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నివారణ కమిటీ సభ్యులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జిల్లా ఎస్పీ పి. పరమేశ్వరరెడ్డిలతో కలసి మత్తు పదార్థాల నివారణ, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నిరోధంపై జిల్లాస్థాయి మాదక ద్రవ్యాల నివారణ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాల వాడకాన్ని, రవాణాను అరికట్ట డానికి ఒక పటిష్టమైన ప్రణాళికను రూపొందిం చాలని సూచించారు. వీటి బారిన పడితే యువత జీవితాలు నాశనం అవుతాయని, అందువల్ల వీటి వినియోగంవల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. సంబ ంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో మాదక ద్రవ్యాల వాడకాన్ని అరికట్టుటకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాల పట్ల ప్రజల్లో సంపూర్ణ అవగాహన కల్పించడమే, వీటి నియంత్రణకు మేలైన మార్గమని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలో డిఅడిక్షన్ సెంటర్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మద్యానికి బానిస అయినవారికి, ఆ అల వాటును మాన్పించడానికి పరివర్తన శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. వీటిపై నియంత్రణ పక్కాగా ఉండాలని, విద్యా సంస్థల్లో అధిక సంఖ్యలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. విద్యా శాఖ కీలక పాత్ర పోషించి యువత చెడు మార్గాలు పట్టకుండా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. జిల్లా ఎస్పీ పి.పరమేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రతి కళాశాలలో మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీలు పటిష్టంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మత్తు పదార్థాల వినియోగం నియంత్రించే డీ ఎడిక్షన్ కేంద్రాలు, పునరావాస కేంద్రాలను ఏర్పాటుచేయాలని ఆయన అన్నారు. రవాణా వ్యవస్థ పై నిఘా ఉందని, జిల్లా లో మాదక ద్రవ్యాల నియంత్రణకు అన్ని శాఖల సహకారంతో అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు పోలీసు సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, సెబ్ ఎన్ఫోర్స్ మెంట్ సూపరింటెండెంట్ రవి కుమార్, డీటీసీ సుశీల, సాంఘిక సంక్షేమశాఖ డిడి లక్ష్మా నాయక్, రిమ్స్ సూపరింటెండెంట్ డా. భగవాన్ నాయక్, వైద్య ఆరోగ్య శాఖ, అటవీ శాఖ, డ్రగ్ కంట్రోల్, విద్యాశాఖ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దామోదర సంజీవయ్య సేవలు చిరస్మరణీయం

**104వ జయంతిలో ఎంపి మాగుంట, కలెక్టర్ దినేష్ కుమార్ ఘన నివాళి**



ఒంగోలు, మేజర్‌న్యూస్: పేద ప్రజల సంక్షేమానికి ఎన్నో సంస్కరణలను తీసుకువచ్చిన మహనీయులు డా. దామోదరం సంజీవయ్యని, అలాంటి మహనీ యుని ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని వారి సంస్కరణలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. డా. దామోదరం సంజీవయ్య 104వ జయంతిని పురస్కరించుకుని బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, నగర మేయర్ గంగాడ సుజాతలతో కలసి కలెక్టరేట్ ఎదురుగా వున్న డా. దామోదరం సంజీవయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఫిబ్రవరి14, 1921లో జన్మించిన సంజీవయ్య ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రిగా, తొలి దళిత ముఖ్యమంత్రిగా అతి చిన్నవయసులోనే సేవలందిం చారని పేర్కొన్నారు. నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన దామోదరం సంజీవయ్య, నిరాడంబరతకు మారుపేరుగా నిజాయితీకి నిలువుటద్దంగా నిలిచి, అందరికీ ఆదర్శప్రాయుల య్యారని పేర్కొన్నారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, బడుగు పేద ప్రజలకు మేలు జరగాలన్న లక్ష్యం తో చేపట్టిన సంస్కరణలు నేటికి కూడా ఆచరణలో అమలు జరుగుచున్నాయ న్నారు. ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్ట్‌కు ప్రాధాన్యత ఇచ్చి అనేక ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణాలకు కారకులైనారని అన్నారు. నేటి యువత వారి ఆశయాలను కొనసాగిస్తూ వారు చేపట్టిన సంస్కరణలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమం లో నగర మేయర్ గంగాడ సుజాత, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మా నాయక్, డిటిసి సుశీల, దామోదరం సంజీవయ్య విగ్రహ కమిటీ ప్రతినిధులు వై.అరుణ్‌కుమార్, సాంఘిక సంక్షేమశాఖ అధికారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎన్.టి.ఆర్ కళాక్షేత్రంలో



దామోదరం సంజీవయ్య విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, నగర మేయర్ గంగాడ సుజాత పాల్గొని డా. దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా కేక్‌ను కట్ చేశారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

# అంబేద్కర్ విదేశీ విద్య పథకాన్ని రద్దు చేసిన జగన్ ప్రభుత్వం

**ముండ్లపాడులో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీలో ముత్తుముల**



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో నాడు తెలుగుదేశం హయాంలో ఎస్సి సోదరుల సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన అంబేద్కర్ విదేశీ విద్య పథకాన్ని రద్దు చేసింది జగన్ రెడ్డి ప్రభుత్వమే అని గిద్దలూరు టీడీపి ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి వైసీపీ సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు మండలం, ముండ్లపాడు గ్రామం లో పర్యటించిన అశోక్ రెడ్డి గ్రామంలో ఇంటింటికి తిరిగి టీడీపి జనసేనల ఉమ్మడి మ్యానిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు, మహిళలకు వివరించారు. అనంతరం గ్రామసభలో వారు మాట్లా డుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి, ఎస్సి సోదరులకు వెన్నుపోటు పొడిచాడని, దళిత సోదరులకు ఎస్సి కార్పొరేషన్ ద్వారా ఒక్క రూపాయి అయిన సబ్సిడీ ఋణం అందించారా అని ప్రశ్నించారు. తాను శాసనసభ్యునిగా ఉన్న సమయంలో గిద్దలూరు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశానని, ఎస్సి కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ ఋణాలు, ముఖ్యమంత్రి సహాయ నిధి, పక్కా గృహాలు, రేషన్ కార్డులు, సిమెంట్ రోడ్లు, త్రాగునీటి సమస్యను పరిష్కారం చేశానని గుర్తు చేశారు. తాను గిద్దలూరు నియోజకవర్గంలోని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటు లో ఉంటానని మీకు ఏ సమస్య వచ్చిన మీ ఇంటి బిడ్డగా పరిష్కారం చేస్తానని, రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ టీడీపి జనసేనలకు మద్దతుగా నిలిచి సైకిల్ గుర్తు పై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పిటీసీ బుడతా మధుసూదన్ యాదవ్, కాపు నాయకులు దుత్తా బాల ఈశ్వరయ్య, నందిన శ్రీను, ప్రధాన కార్యదర్శి దూదేకుల నరసింహులు, స్థానిక సర్పంచ్ కడియం శేషగిరి రావు, బొమ్మినేని వెంకటేశ్వర్లు, వినుకొండ చిన్న, కొమ్మునూరి ఓబయ్య, కమల శివ, బైనగారి ప్రభాకర్, బైనగారి యేసయ్య, బైనగారి గురువయ్య, దుగ్గిపోగు నాగయ్య, డమాలా సతీష్, ఓటూరి ప్రసాద్, రమేష్, అరిగేల నారాయణ, మండ్ల రంగనాయకులు, బత్తుల రమణ, బత్తుల రవి, శీలం కృష్ణమూర్తి, శివపురం మురళీ, అశోక్ నాయక్, సూరె మహేష్, నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు గుర్రం దానియేలు, టీడీపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం: మంత్రి నాగార్జున




నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకొని గ్రామా లను అభివృద్ధి చేసుకుందామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమా వేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి మేరుగ నాగార్జున మాట్లా డుతూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు, మండల పరిషత్ కు నిధులను కేటాయించటం జరుగుతుందన్నారు. ఆ నిధులను గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతి నిధులు సక్రమంగా వినియోగించు కొని అభివృద్ధి చేసుకోవాలన్నారు. గ్రామాల్లో ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకు రావాలన్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి ఏదైనా పనులు మధ్యలో ఆగిపోయిన నూతన పనులకు ఆమోదం లభించక పోయినా, పనుల నిర్మాణాలు పూర్తయి బిల్లుల చెల్లింపులో సమస్యలు ఏవైనా ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచి ంచారు. సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే ఆయా పనులకు పరిష్కార మార్గం చూపించడం జరుగుతుందన్నారు. ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడ ంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కిందన్నారు. అందు బాటులో ఉండి ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్ల వేళలా అందిస్తానని తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో తనను ఆశీర్వ దించాలని కోరారు.

అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో మొక్క లను నాటారు. సమావేశంలో ఎంపీడీవో మహాలక్ష్మి వివిధ శాఖల అధికారులు మండల పరిషత్ సభ్యులు పాల్గొన్నారు. మండల కేంద్రమైన నాగులుప్పలపాడులో బుధవారం క్రైస్తవ సంఘ కాపరుల ఆత్మీయ సమ్మేళనంలో సంత నూతలపాడు నియోజకవర్గ ఇన్చార్జి మంత్రి మేరుగ నాగార్జున పాల్గొన్నారు.